# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 18, నవంబర్ 2023 16 పేజీలు






### హుజురాబాద్‌లో కౌశిక్‌ను గెలిపించండి..

## నియోజకవర్గ అభివృద్ధి పూర్తి బాధ్యత నాదే

● లక్షలాది సభకు తరలివచ్చిన జనం ● ప్రజా ఆశీర్వాదసభలో ముఖ్యమంత్రి కేసీఆర్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కొద్ది రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని. 14 ఏళ్లు కొట్లాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో ఎవరో చెప్పిన మాటలు నమ్మకండి.. మీరే ఐదు ఏళ్లు గోసపడతారు. తెలంగాణకు కాపాలగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వంకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రజాఆశీర్వాదసభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారు. 2లో...

### రాష్ట్రాని విచ్ఛిన్నంచేసే పార్టీలకు

## ప్రజలు బుద్ధి చెప్పాలి



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాని విచ్ఛిన్నంచేసే రాజకీయ పార్టీలకు, నాయకులకు ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. నూటికి నూరు శాతం బీఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అన్ని కులాలు, మతాలు, అన్ని వర్గాల ప్రజల స్వేచ్ఛ, సమలక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 2 లో..

- వందశాతం బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ
- దేశంలో అత్యధిక పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- కరీంనగర్ గడ్డ చైతన్యవంతమైన ఓటర్లకు అడ్డా
- 30న ప్రతిపక్షాలకు ప్రజలు తమాషా చూపిస్తారు
- కరీంనగర్ జిల్లాల్లో ప్రజా ఆశీర్వాదసభలో పాల్గొన్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

### పేషంట్స్‌తో ఆసుపత్రి సిబ్బంది

## సానుకూలంగా స్పందించాలి

మాత, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే పేషంట్‌లతో, వారి సహాయకులతో ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది సానుకూలంగా స్పందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని మాత, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న వివిధ బ్లాక్‌లను పరిశీలించిన కలెక్టర్ పేషంట్‌లకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. 2లో...

### శిక్షణ కేంద్రాలను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



8 లో..

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# రాష్ట్రాని విచ్ఛిన్నంచేసే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలి



మొదటి పేజి తరువాయి..

కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానం, చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం మధురనగర్, హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. రాష్ట్రంలో దళితబంధు, రైతు బంధు, రైతు భీమా, ఫింఛన్ల పెంపు వంటి అనే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గత పదేండ్ల పాలనలో ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. తెలంగాణ ఉద్యమానికి పునాది, అనేక విజయాలకు నాంది, రాష్ట్ర ప్రజలకు వ్యక్తిగతంగా నన్ను ఉద్యమ నాయకుడిగా అందించినటువంటి గడ్డ కరీంనగర్ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. 58 ఏండ్లు తెలంగాణ ప్రజలను రాష్ట్రం ఇవ్వక ఏడిపించిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. 1969లో తెలంగాణ కోసం ప్రజలు ఉద్యమం చేస్తే 400ల మందిని కాల్చి చంపిన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. అనేక ఉద్యమ ఘట్టాలలో ప్రథమ స్థానంలో ఉండేది ఈ కరీంనగర్ మట్టి, కరీంనగర్ గడ్డ అద్భుతమైనటువంటి విజయాన్ని అందించి ఈ గ్రౌండ్ ఏ అని తెలిపారు. ఏదైనా రాష్ట్రం బాగుపడ్డదా వెనుకకు పోయిందా ముందుకు వచ్చిందా అని చూడడానికి ఇతర రాష్ట్రాల అభివృద్ధితో పోల్చుకుంటే సరిపోతుందన్నారు. భారతదేశం చరిత్రలోనే వందల రూపాయలు పెన్షన్లు మానవ దృక్పథంతోని గుర్తించి వేల రూపాయలు చేసింది బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు నేటికి కూడా అనేక రాష్ట్రాలలో రూ.500ల నుండి రూ.700ల వరకు మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని గుర్తుచేశారు. మానవీయ కోణంలో ఉండేటటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చి అమలు చేస్తోందన్నారు. త్రాగు, సాగు నీటి కష్టాలు కరీంనగర్ జిల్లాలో తీరాయన్నారు. ధరణి పోర్టల్ ద్వారా అద్భుత ఫలితాలు వచ్చాయని, పంచాయతీలు తగ్గిపోయి రైతులకు భూముల మీద అధికారం వచ్చిందన్నారు. ధరణి ద్వారా రైతు బంధు డబ్బులు నేరుగా రైతుల ఖాతాలో వేస్తున్నామని స్పష్టం చేశారు. బారా హజార్ కరోడ్ పది సంవత్సరాల్లో ముస్లింల అభివృద్ధి కోసం ఖర్చు చేశామన్నారు. 1019 రెసిడెన్షియల్ పాఠశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. మత, కుల పంచాయతీలు పెట్టె పార్టీలు కావాలా అన్ని వర్గాల ప్రజలను సమానంగా అభివృద్ధి చేసే సెక్యులర్ పార్టీ బీఆర్ఎస్ కావాలా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇవ్వలేదన్నారు. ఎన్ని సార్లు అడిగినా, లేఖలు రాసినా ఒక్క నవోదయ విద్యాలయాన్ని కూడా బీజేపీ ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ విద్యాలయాన్ని కేటాయించాలని నిబంధనలల్లో ఉన్నప్పటికి రాష్ట్రానికి కేంద్రం మొండి చెయ్యి చూపిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామని, అందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నాలుగు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు.

**కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో ...** కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమ చరిత్రలో మొట్టమొదటి సింహగర్జన బహిరంగ సభకు ఎస్ఆర్ఆర్ కాలేజీ ఆవరణ వేదికగా నిలిచిందని గుర్తుచేశారు. ఇక్కడి నుండే ప్రజలకు తెలంగాణ రాష్ట్రం తీసుకురాకుండా ఉద్యమాన్ని విరమిస్తే నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని చెప్పినట్లు తెలిపారు. అప్పుడు ఈ గ్రౌండ్లో ఎవరు ఊహించనంత మంది ఉన్నారని, ఈ గ్రౌండ్లో ఎంతమంది ఉన్నారో అంతకు మూడు వంతులు ఎక్కువ మంది బయట ఉండి నా మాటలు విన్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలోనే మొట్టమొదటి ఘట్టానికి ఆరంభం కరీంనగర్ జిల్లా కేంద్రంగానే జరిగిందన్నారు. అటువంటి పోరాట పటిమ ఉన్న ప్రజలు, నాయకులకు పుట్టినిల్లు కరీంనగర్ గడ్డ అని అన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజలు చాలా చైతన్యవంతమైన వారని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గంగుల కమలాకర్ చాలా బాగా అభివృద్ధి చేశారని తెలిపారు. కరీంనగర్ రోడ్లు, మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన గంగుల కమలాకర్ను ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ప్రజలకు నిత్యం గంగుల కమలాకర్ అందుబాటులో ఉంటారని, ఈ సారి గెలిస్తే ఆయనకు మంచి పదవి ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**చొప్పదండి ప్రజా ఆశీర్వాద సభలో ...** చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురనగర్ నిర్వహించిన సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి స్థానికుడైన సుంకే రవిశంకర్ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలలో అనేక కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల చాలా సార్లు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ఆగమాగం కాకుండా ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. బీఆర్ఎస్ నుండి రవిశంకర్ పోటీ చేస్తున్నారని, అదేవిధంగా ఇతర పార్టీల నుండి కూడా వేరే వారు పోటీ చేస్తుంటారు కానీ అభ్యర్థి వెనుకన్ను పార్టీ గురించి ఆలోచించి, గతంలో చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టింది తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పుట్టింది 50 ఏండ్లు అవుతుందని, ప్రజలకు ఏం చేసిందో ఆలోచించాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న కొండగట్టు దేవాలయాన్ని సుమారు రూ.100 నుండి రూ.1000 కోట్ల వరకు అయిన ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వరద కాలువను సజీవంగా చేసుకుని 1.25 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. చొప్పదండిలో 100 బెడ్ హస్పిటల్ సాంక్షన్ అయ్యిందన్నారు. గోపాల్రావుపేట, ఘర్షకుర్తి గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తామన్నారు.

**హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో ...** హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న పాడి కౌశిక్రెడ్డిని ప్రజలు గెలిపించాలన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కౌశిక్రెడ్డిని గెలిపిస్తే రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అభ్యర్థిని గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానిస్తూనే, మరోవైపు ఒకే మాటలో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రయోజనం ఏమీ ఉండదని చెప్పకనే ముఖ్యమంత్రి ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో అభ్యర్థులను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి వెనుక ఒక పార్టీ ఉంటుందన్నారు. అయితే ఆ పార్టీ గతంలో ఏ విధమైన అభివృద్ధి చేసింది .. అధికారంలోకి వస్తుందా .. లేదా అని ఆలోచించి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు.

## హుజూరాబాద్లో కౌశిక్ను గెలిపించండి..
## నియోజకవర్గ అభివృద్ధి పూర్తి బాధ్యత నాదే

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు మాట్లాడుతూ 75సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇంకా పరిణితి రాలేదని, ఎప్పుడైనా ఎన్నికలు వచ్చాయంటే.. రాజకీయ పార్టీలు, నేతలు ముక్కు మొఖం తెల్వనోడు.. ప్రజల గోస తెల్వనోడు.. ఓట్ల కోసం వచ్చి ఆచారణకు సాధ్యం కాని అబద్దాలు, ఆరోపణలు, నోటికి వచ్చినట్లు కూస్తారని, అలాంటి నేతలను ఈ ప్రాంతానికి ఏం చేసారో.. ప్రజలు నిలదీయాలని, ఆ పార్టీల చరిత్ర తీరు తెన్నులపై చర్చ జరపాలని కేసిఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. మీ చర్చల్లో ఏది రత్నమో.. ? ఏది బండ రాయో.. ? మీరే ఎంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. మీ దగ్గర ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వ్యక్తి ఏ రాజకీయ పార్టీకి చెందిన వారో ఆలోచించండి. ఆయన గుణగనాలను అంచనాలు వేయండి.. గుడ్డిగా ఏదో ఒక ఊపులో ఓటు వేయకండి.. రాష్ట్రంలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలలో పోటీ చేస్తున్నాయి. ఒకటి బిఆర్ఎస్ పార్టీ, రెండోవది కాంగ్రెస్ పార్టీ, మూడోవది బిజెపి పార్టీలు ప్రజల కష్టసుఖాలవైపు కన్నెత్తి చూడనోళ్లు పెద్ద పెద్ద ముచ్చట్లు చెబుతున్నారు. ధరణీ తీసుకపోయి గంగాలెత్తా.. అంటాడు ఒకడు.. మూడు గంటల కరెంట్ కావాలంటడు ఒకడు.. ఒకడు కరెంట్ బావులకు మీటర్ పెట్టమంటాడు.. ఇది వారి నైజం.. అలాంటి దుర్మార్గులు ఓట్ల కోసం వస్తే నిలదీయండి. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కోసం ఒక్క మెడికల్ కాలేజీగానీ, ఒక్క నవోదయ పాఠశాల కాని ఇవ్వలేదని, అలాంటి పార్టీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలని ప్రజలను కేసిఆర్ ప్రశ్నించారు. ఆగం కాకండి.. మంది మాటలు పట్టుకుని, మార్వానం పోతే.. మల్లోచ్చే వరకు ఇళ్ల కాలీ పోయిందట.. ఎవ్వరి మాటలు నమ్మకండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడేది. బిఆర్ఎస్ పార్టీ ఒక్కటే నని కేసిఆర్ స్పష్టం చేసారు. 2004 సంవత్సరం తెలంగాణ ఉద్యమంలో మీరంత నాతో కలిసి పొరాటం చేసిన వాళ్లే, ఇవ్వాల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికే వచ్చే 25వేల కోట్లు నిధులు నిలుపుదల చేసిందన్నారు. అయినప్పటికి ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నమన్నారు. అప్పుడు కాంగ్రెస్తో పొత్తు పెట్టుకుని, ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో ఆ పార్టీని అధికారంలోకి వస్తే దొకా చేసిందని కేసిఆర్ విరుచుకుపడ్డారు. ఓ రాజకీయ పార్టీ రైతుబంధు వేస్ట్ అంటున్నారు.. రైతుబంధు ఉంచాలా.. వద్దా.. అంటూ ప్రజల చేత కేసిఆర్ చేతులెత్తించారు. ధరణి వల్ల రైతుబంధు పైసలు మీ ఖాతాలలో పడుతున్నాయన్నారు. రైతులు ధాన్యం అమ్ముకున్న ఆ డబ్బులు మీ ఖాతాలో పడుతున్నాయన్నారు. ధరణీ పోర్టల్ తీసివేస్తే.. వైకుంఠపాలి ఆటలో పెద్ద పాము మింగినట్లు బ్రోకర్ వ్యవస్థ ఎక్కువవుతుందని కేసిఆర్ ఆందోళన వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రజల కోసమే పుట్టింది.. బిఆర్ఎస్ పార్టీఅని, మీరంత ఎవరు ఎన్ని చెప్పిన ఆలోచన చేయలన్నారు. మీరు సానుభూతి మాటలకు పొంగిపోయి బిజెపి వ్యక్తిని గెలిపిస్తే ఏం చేసాడు.. ఇప్పటి వరకు ఏకాన పనిచేయాలేదన్నారు. అభివృద్దిలో శూన్యం అని అన్నారు. ఇప్పుడు బిజెపికి తిరిగి ఓటేస్తే ఎల్లన్నకు ఎద్దు లేవు.. బక్కన్నకు బండి లేదన్న విధంగా అభివృద్ధి శూన్యం అవుతుందన్నారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు.. అవి గాలి మాటలే తప్ప ప్రజలకు ఓరిగేటివి కావన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో దళితబంధు, కళ్యాలు



అభివృద్ధి చేసిన కేసిఆర్కు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఇక్కడ ఈటల రాజేందర్కంటే ముందు బిఆర్ఎస్ పార్టీ జెండా మోసిన వ్యక్తి పాడి కౌశిక్రెడ్డి తండ్రి సాయినాథ్రెడ్డి అని కేసిఆర్ గుర్తు చేసారు. కౌశిక్రెడ్డి నా కొడుకు లాంటి వారు.. ప్రజల తరువున ఆయన అడిగిన మండలాలను ఏర్పాటు చేస్తాను.. నేను దగ్గర ఉండి నియోజకవర్గ బాధ్యతలు తీసుకుని, అభివృద్ధి చేస్తానని సిఎం కేసిఆర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజలు పాలిచ్చే బర్రెను గెలిపించండి.. దున్నపోతును కాదు.. పనిచేసే వారేవరో... కాలయాపన చేసి, సానుభూతి సన్నాయి నొక్కులు నొక్కేవారేవ్వరో.. మీకే బాగా తెలుసు.. కౌశిక్రెడ్డిని గెలిపిస్తే ఇక్కడ జరిగే మంచి ఏవిదంగా ముందుకు సాగిపోతుందో.. చెడును గెలిపిస్తే.. ఎంత వెనుకబడిపోతారో.. ప్రజలు బాగా ఆలోచించాలని కేసిఆర్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో అన్ని సర్వే సంస్థలు బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని తేగేసి చెబుతున్నారని, ఇక్కడ కౌశిక్రెడ్డిని గెలిపిస్తే మీ ఆశించిన అభివృద్ధి జరగుతుందన్నారు. ఈ ఆశీర్వాద సభలో రాష్ట్ర మంత్రి గంగుల కమాలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్కుమార్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ స్పీకర్ మధుసుధనాచారి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కనుమల్ల విజయ, టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్రావు, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న, 5మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నేతలు తక్కల్లపల్లి సత్యనారాయణరావు, దేశిని కోటి, పి మనోహార్రావు, పి సత్యనారాయణ రావు, తిరుపతిరెడ్డిలతో పాటు లక్షలాది మంది 5మండలాల నుండి ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## పేషంట్స్తో ఆసుపత్రి సిబ్బంది సానుకూలంగా స్పందించాలి

మొదటి పేజి తరువాయి..

ఆసుపత్రిలో ఉన్న వివిధ బ్లాక్లను పరిశీలించిన కలెక్టర్ పేషంట్లకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్నాయని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్లు, వారి సహాయకులతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సానుకూలంగా స్పందించాలని, వారితో ఓపికగా వ్యవహరించాలని, మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఆసుపత్రికి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని, ఉదయం 9గంటల వరకు ఆసుపత్రిలో ఓపి సేవలు ప్రారంభం కావాలని, ఆసుపత్రి సిబ్బందికి బయో మెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శౌరయ్య, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్





**4.060 కేజీల గంజాయి స్వాధీనం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం సిపి రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు గోదావరిఖని టూటౌన్ పరిధి గోదావరి బ్రిడ్జీ ప్రాంతంలో నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది అనుమానాస్పదంగా బైక్‌లపై వచ్చిన ఐదుగురు వ్యక్తులను ఆపి వారిని తనిఖీ చేయగా, వారి వద్ద ఉన్న బ్యాగులలో 4.060 కేజీల డ్రై గంజాయి లభించింది. దీని విలువ సుమారు 80,200 రూపాయలు ఉంటుందని తెలిపారు. అనంతరం వారిని విచారించగా గాజుల సిద్ధార్థ, దాసరి వినోద్, ఎండి.ఇర్ఫాన్, సతికం శ్రీరామ్ వర్మ, ఎండి.అజరుద్దీన్‌గా తెలిపి, చెడు అలవాట్లకు, గంజాయికి బానిసలై గంజాయి తాగడం కోసం, తక్కువ సమయంలోఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి నుంచి గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి గోదావరిఖనిలో అమాయకపు స్టూడెంట్స్, యువతకు ఎక్కువ ధరకు అమ్ముతామని తెలిపినట్లు చెప్పారు. నిందితుల వద్ద లభించిన గంజాయి, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకొని, తదుపరి విచారణ కోసం గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని తెలిపారు.

## మైనారిటీలను మోసం చేసిన బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.

శుక్రవారం స్థానిక అశోక్ నగర్‌లోని జమే మజీద్ వద్ద, పాత మున్సిపల్ వద్ద మజీద్‌లో మైనారిటీ సోదరులను కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలుసుకున్నారు. మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్‌తోనే మైనారిటీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట నాయకులు, కార్పొరేటర్లు, మైనారిటీ సోదరులున్నారు.

# ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా



**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

చేతి గుర్తుకు ఓటు వేసి ఒకసారి గెలిపించి ఆశీర్వదిస్తే కోర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, భర్తీ పూర్, మూలరాంపూర్ గ్రామాల్లో శుక్రవారం చేతి గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు జువ్వాడి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం, అర్హులైన మహిళలకు రూ.2500 పెన్షన్,తో పాటు రైతులకు రెండు లక్షల ఋణమాఫి లాంటి ఆరు పథకాలను అమలు పరుస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు నెలల్లో తిరిగి ప్రారంభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు సార్లు ఓటు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే నియోజకవర్గంకు చేసింది ఏమి లేదని తన కుటుంబ ఆస్థులు పెంచుకున్నాడాని ఇప్పుడు తన కొడుకును ఎమ్మెల్యేగా చేసి మరింత దోచుకోవాలని చూస్తున్నారాని విమర్శించారు ఈ కార్యక్రమంలో జనసమితి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి, లోక నరేంధర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సునీల్, ఇబ్రహీంపట్నం మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్కిడి నర్స వ్వ, మండలాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**Format C-1**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

**Name and address of candidate: JUVVADI NARSINGA RAO**
**H.No.1-1-645, BeemuniDubba, Korutla- 505326.**

**Name of political party:** **INDIAN NATIONAL CONGRESS**

**Name of Election:** **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**

**Name of Constituency:** **20- Korutla**

I.**JUVVADI NARSINGA RAO**, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| S. No | Pending Criminal Cases | | | Details about cases of conviction of criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and Status of case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed. |
| 1 | NIL | NIL | NIL | NIL | NIL |

**Sd/- JUVVADI NARSINGARAO, 20- Korutla**


### 20 క్వింటాళ్ల వరి ధాన్యం చోరి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పంతులు వారి తోటలో 20 క్వింటాళ్ల బాస్మతి వరి ధాన్యం గురువారం రాత్రి చోరికి గురయింది. కోత పట్టిన ధాన్యం తోటలో ఆరపోయగా గుర్తుతెలియని వ్యక్తులు ధాన్యాన్ని దొంగిలించారు. బాస్మతి ధాన్యం పరిసర ప్రాంతాల్లో ఎవ్వరు పండించపోయి పండించిన బాస్మతి ధాన్యాన్ని గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారని పంతులు ఫాం సూపర్‌వైజర్ తుమ్మల సాయికుమార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దొంగిలించిన వారిని పట్టుకుని వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

# నేరాలు-దారుణాలు

## మృతుని కుటుంబానికి పరామర్శ



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన రేగుల బాబు వారం రోజుల క్రితం కువైట్‌లో గుండెపోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఉమ్మడి కరీంనగర్ మాజీ జడ్పి చైర్ పర్సన్ తులా ఉమా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఉమా వెంటమాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ లక్ష్మణ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి స్వామి, నాయకులు ఉపేందర్ రెడ్డి, గసికంటి శంకర్, మనుక మల్లేశం, కుమ్మరి స్వామి, గడ్డం సతి రెడ్డి, గడ్డం లచ్చిరెడ్డి, లింగంపల్లి మల్లేశం తదితరులున్నారు.

## సిఎం కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

కరీంనగర్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును శుక్రవారం నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ.7 వేలు జరిమానా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కాలనీకి చెందిన 8 సంవత్సరాలు మైనర్ బాలిక తన ఇంటి దగ్గరలో గల కిరాణం షాప్‌లో తినుబండారాలను కొనుకోవడానికి వెళ్లగా అదే కాలనీకి చెందిన కిరాణం షాప్ నిర్వాహకుడు నిందితుడు ముస్తాఫా (40) అనే వ్యక్తి ఆ బాలికకు మాయమాటలు చెప్పి బెదిరించి కిరాణం షాప్ వెనుకలో ఉన్న ఒక గదిలోకి తీసుకొని వెళ్లి అత్యాచారం చేశాడు.విషయం ఇంట్లో వారికి చెప్తే చంపుతానని బెదిరించాడు.ఆ బాలిక కోసం వెతుకుతున్న తల్లిదండ్రులు ఆ ముస్తాఫా షాప్ నుండి ఏడుస్తూ వస్తున్న బాలికను గమనించి,విషయం తెలుసుకుని బాదితురాలి తల్లి ఫిర్యాదు చేసింది.సాక్షాదారాలు విచారించిన న్యాయమూర్తి సుగాలి నారాయణ,అడిషనల్ సెషన్ జెడ్జి ఫాస్ట్ ట్రాక్‌కోర్టు నిందితునిపై నేరం రుజువు కాగా యావజ్జీవ కారాగార శిక్షతో పాటుగా రూ.7 వేలు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించడం జరిగింది.పై కేసులో నిందితులకు శిక్షపడడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.

## రంగరావుపేటలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని రంగారావుపేట, కెసిఆర్ తండాలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని బిఆర్ఎస్ పాలనలో అవినీతే తప్ప అభివృద్ధి జరిగిందేమి లేదని చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోగిటి అంజయ్య, నాయకులు సొప్పరి శేఖర్, గుగ్లావత్ నారియ, దేవదాస్, మల్లయ్య, అందె మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగరావును గెలుపించాలంటూ కృష్ణారావు ప్రచారం



**కోరుట్ల, ప్రభాతవార్త**

నియోజకవర్గ కేం ద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు గెలుపించాలని, చేతు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ఐబి రోడ్ ప్రాంతంలోని మజీద్ వద్ద, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంతంలోని మరో మజీద్ వద్ద ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వెంటనే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల స్కీములు నెరవేరుస్తామన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే ప్రకటించిన మెనిఫెస్టోలో ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు నయీం, వాసిమ్, లక్ష్మీరాజం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళల్లా ముందుకు సాగయని తెలపుతూ మళ్ళీ రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అదికారంలోకి వస్తుందని తెలుపుతూ కా ంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, ఆరాచాకాలను ప్రజలు గుర్తించి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని జువ్వాడిని బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాము, దుర్గం శేఖర్, తుమ్మనపల్లి రాంప్రసాద్, దొమకొండ రమేష్, ఎల్ల నరేష్, సోమిడి శివ, గద్దల భరత్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**మల్హర్‌రావు, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోయకుంట వద్ద గల ప్రసిద్ధి చెందిన నాగులమ్మ దేవాలయంలో శుక్రవారం నాగుల చవితిని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు చేరుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసిన అనంతరం నాగులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. నాగుల చవితి సందర్భంగా నాగులమ్మ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో సంతరించుకుంది.



## కోరుట్లకు చేరిన శ్రీరాముల పాదుకలు





**కోరుట్ల, ప్రభాతవార్త**

శ్రీరామ జన్మభూమి, అయోధ్య నగరంలోని రామాలయంలో జనవరి 2024లో ప్రతిష్టించనున్న రాములవారి పాదుకలను శ్రీనివాస్‌శర్మ, ఆరుగురు సభ్యుల బృందం పాదయాత్ర చేస్తూ భారతదేశ వ్యాప్తంగా ప్రదర్శిస్తూ జనవరి వరకు అయోధ్యకు చేరుకోనున్నాయి. కాగా అట్టి శ్రీరాముల వారి పాదుకలు పట్టణంలోని రామాలయం, రామ్‌నగర్ హన్మాన్ మందిరం, అయ్యప్పగుట్ట హన్మాన్ మందిరంకు చేరుకొగా భక్తులు పెద్ద ఎత్తున్న పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనార్థం ఆలయాల్లో ఉంచి దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్ల శివకుమార్, గజం రాజు, రొండి రవికుమార్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పలు మజీద్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కి మద్దతుగా పట్టణంలోని పలు మజీద్‌లలో శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే సతీమణి సరోజనమ్మ ఆద్వర్యంలో మైనార్టీ నాయకులు ముస్లిం పెద్దలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి డా.సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కోరుట్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌ని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ ఉజగిరి శ్రీనివాస్, మన్నెఖాన్, మార్గం గంగాధర్, మెరపు గంగాధర్, లింగంపల్లి సంజీవ్, మైనార్టీ నాయకులు నవాబ్, ఖుతుబోద్దిన్ పాషా, అన్వర్, జావిద్, ఫారుఖ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ

**పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త**

కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది.ఆ పార్టీ విధానాలతో విసుగు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరుతున్నారు.తాజాగా పరకాలలో కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆత్మకూరు మండలం గూడెప్పాడు ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రజినికర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఆయనకు గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ వైపు ఉన్నారని,పరకాలలో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు.మరో వైపు బిఆర్ఎస్‌లో చేరికల జోష్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నది.కొత్త,పాత అనే తేడా లేకుండా కలిసికట్టుగా బిఆర్ఎస్ విజయానికి కృషి చేస్తామని ఉత్సాహంగా చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## 0.90గ్రాముల బంగారంతో అభిమాని చేసిన స్వర్ణ ప్రపంచ కప్



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**

భారత్ క్రికెట్ చరిత్రలో ఓటమి లేకుండా ఫైనల్ చేరడం గొప్ప విషయమని క్రికెట్ అభిమాని, స్వర్ణకారుడు తుమ్మనపల్లి నరేష్ అన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన స్వర్ణకారుడు నరేష్ గతంలో 0.200మిల్లీల స్వర్ణకప్ తయారు చేయడాన్ని ఆదర్శంగా తీసుకొని 0.90మిల్లీల బంగారంతో అతి చిన్న స్వర్ణ ప్రపంచకప్ తయారు చేశాడు. క్రికెట్‌పై అభిమానంతో, మన భారత జైత్రయాత్ర విజయాలతో ముందుకు సాగుతుంటే, ఎంతో కష్టమైన ప్రపంచ కప్ నమూనాతో చిన్న ప్రపంచ కప్ తయారు చేయడం అద్భుతమని స్నేహితులు, క్రికెట్ అభిమానులు, గ్రామ ప్రజలు నరేష్‌ను అభినందించారు. ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగితే ఫైనల మ్యాచ్‌లో ప్రపంచ కప్ సొంతం చేసుకోవాలని కోరుతున్నారు.

## పీజీ పరీక్ష ఫలితాల్లో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

శాతవాహన యూనివర్సిటీ శుక్రవారం ప్రకటించిన పీజీ రెండవ, నాల్గవ సెమిష్టర్ పరీక్ష ఫలితాల్లో కోరుట్ల రామకృష్ణ పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ రెండవ సెమిస్టర్ విభాగంలో పల్లికొండ పావని 8.91, మాసుల నవ్య 8.91, ముందల ప్రసన్న 8.14, వడ్డేపల్లి సౌమ్య 8.13, వీరబత్తిని స్వర్ణ 8.1జీపీఏ, ఎంఎస్సీ బోటనీ నాల్గవ సెమిస్టర్‌లో వెగ్యారపు లక్ష్మీప్రసన్న 7.2, ప్రియాకం 6.69సీజీపీఏ, ఎమె మ్సీ మ్యాథమెటిక్స్ నాల్గవ సెమిస్టర్ విభాగంలో అస్మ 6.98, ఫమీద సిలత్ 6.44సీజీపీఏ సాధించి యూనివర్సిటీలోనే ఉత్తమ ఫలితాలను సాధించారు. పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియఅంజయ్యగౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**మల్హర్‌రావు, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కొయ్యల మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా మృతుని కుటుంబాన్ని నాయి బ్రాహ్మణ బీసీ నేతలు శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి 25కేజీల బియ్యం అందజేసి, అధైర్యపడవ్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జాతీయ బీసీ జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, మండల బీసీ సంఘం సీనీయర్ ఆయకులు అనిపెద్ది రాంబాబు, బ్రహ్మాచారి, చల్ల కుమార్, కేశవ్, తిరుపతి, సమ్మయ్య, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుడి కుటుంబానికి చేయూత

**చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో బాధిత కుటుంబానికి మిత్రులు శుక్రవారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన నాంపల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. అతని కుమారుడు సంపత్ పాఠశాల మిత్రులు గ్రామానికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తమ వంతు సహాయంగా మిత్రుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల లక్ష్మీనారాయణ, కన్నం భాస్కర్, మండల మల్లయ్య, మొగులాజి ఈశ్వర్, లక్క స్వామి, నాంపల్లి శ్రీనివాస్, ఒంటరి రాములు,



మజ్జిగ కుమారస్వామి, చీకటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పరపల్లిలో..**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మృతురాలి కుటుంబానికి దాతలు చేయూతనందించారు. గ్రామానికి చెందిన నవీండ్ల రజిత అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందింది. భర్తతో సహ భర్త యాకయ్య వికలాంగుడు. అప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబం భర్య మృతితో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ ముందుకు వచ్చారు. వాట్సాప్ ద్వారా దాతలు స్పందించారు. మొత్తం రూపాయలు 22500 చందాలు రాగా వాటిని ఆ కుటుంబాన్ని పోస్టు ఆఫీసులో డిపాజిట్ చేసి అందించారు. ఇందుకు బాధిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో గ్రామ పెద్దలు, విద్యావంతులు, అందె వెంకటేశ్వర్లు, బొమ్మెర సతీష్, వట్టె రవికిరణ్, రుద్ర రాజు, మొగిళి స్వామి, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## రెండో రోజు కొనసాగిన 23వ మండల పూజా మహోత్సవ మహాన్నదానం

**నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు శ్రీశ్రీ దర్శశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో రెండో రోజున మహాద్వజారోహణం నిర్వహించగా ఆలయ అర్చకులు దేవీష్‌మిశ్రా పూజా నిర్వహణలో తాంత్రీయ పద్ధతిలో గజద్వారోహణ ముందుగా నూతన వస్త్రస్వామివారికి మంగళవాయిద్యాలతో పసుపు కుంకుమ పువ్వుల మహాద్వజారోహణం పథకావిష్కరణ, చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ శుక్రవారం మహాన్నదానంలో వరంగల్ రైస్‌మిల్లర్స్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ దేవాలయ కమిటీ ప్రతి ఒక్కరికి మండల పూజా మహోత్సవ పూర్తి వరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, వంగేటి గోవర్ధన్ గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, చింతల కమలాకర్‌రెడ్డి, బొద్దుల దివాకర్, భూపతి లక్ష్మీనారాయణ, చింతల నిరంజన్, శ్రీరాముల శంకరయ్య, నాడెం శాంతికుమార్, పబ్బ రమేష్



తదితర మాలాదార స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలి

**దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త**

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను



ఫలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య రవాణా సౌకర్యం ఉపకార వేతనం మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. వార్షికపరీక్షల్లో పదో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. తరగతుల్లో వెనుకబడిన విద్యాలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, భద్రమ్మ, జ్యోతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

**-ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రసాద్**

**-మేడిపల్లి ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని మేడిపల్లి ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయం నుండి స్పెషల్ ఆఫీసర్ ఎం.లక్ష్మీ ప్రసాద్ తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను డార్మెటరీ భవనంను, భోజనశాలను, లైబ్రరీ, హెల్త్ రూం, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. పదవతరగతి చదివే విద్యార్థులతో మాట్లాడి అందరూ 10జీపీఏ సాధించే విధంగా వారికి ప్రేరణ నిచ్చారు. విద్యార్థుల సమ్మేటివ్ అసిస్మెంట్ ఒకటి ఫలితాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ విద్యార్థుల కోసం బాత్రూమ్స్ ఓవర్‌హెడ్ ట్యాంక్ డైనింగ్ హాల్ ఎక్స్‌టెన్షన్ చేయాలని విద్యుత్ సబ్మెర్సిబుల్



మోటర్ వంటి సదుపాయాలు కల్పించగలరని కోరారు. స్పెషల్ ఆఫీసర్‌తో పాటు సహాయ గిరిజన అభివృద్ధి అధికారి దేశీరాం తనిఖీల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు, భోధనేతర సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులందరూ కలిసి గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ అందించిన టైం టేబుల్ ప్రకారం విద్యార్థులకు ప్రత్యేక తరగతులను స్లిప్ టెస్టులను స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా నిర్వహించి 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిశంకర్‌తో పాటు భోధన సిబ్బంది, భోధనేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ భారతి తెలిపారు. ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన చేపట్టే ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. ఇందుకు గ్రామాల సర్పంచ్‌లు మండల ప్రాదేశిక సభ్యులు ప్రభుత్వ అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

# జగిత్యాల వార్త

## జయముఖిలో ఓటర్లకు అవగాహనా కార్యక్రమం



**నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త**

పట్టణంలోని జయముఖి ఫార్మసి, ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య, వరంగల్ కన్జ్యూమర్ ఫోరమ్‌ల కళాశాల ప్రిన్సిపాల్ వసుదేవమూర్తి ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫార్మసి ప్రిన్సిపాల్ వసుదేవమూర్తి మాట్లాడుతూ ఓటును ప్రతి ఒక్కరు బాగా ఆలోచించి దేనికి లొంగిపోకుండా మంచి అభ్యర్థికి ఎవ్వరు నచ్చకుంటే నోటాకు అయినా రహస్యంగా, స్వేచ్ఛగా వేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరు అందరితో ఓటు వేయించి ఓటింగ్ శాతం పెంచాలన్నారు. తర్వాత స్వచ్ఛంద సంస్థల కార్యదర్శి కోట డేవిడ్ మాట్లాడుతూ తొందరపాటుతో ఓటును దుర్వినియోగం చేయవద్దని తర్వాత ఐదు సంవత్సరాలు బదపడవద్దని అన్నారు. ఫోరం రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశం అగ్రగామిగా ఎదగాలంటే మంచి ఎమ్మెల్యే అభ్యర్థిని తద్వారా మంచి ప్రభుత్వానికై సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ అడ్వైజరి మెంబర్ బెజ్జంకి ప్రభాకర్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక



**చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. చేరిన వారిలో బానోతు శంకర్, వాంకుడోతు సర్దార్, భూక్య రెడ్యా, భూక్య వాల్యా, బాన్య, రమేష్, కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణచైతన్యరెడ్డి, గ్రామ సర్పంచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు ఐక్యం కావాలి

**దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త**



ముదిరాజ్‌లు చేయి చేయి కలిపి ఏకం కావాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని పోనకల్, బిక్కాజిపల్లి గ్రామాల్లో శుక్రవారం ముదిరాజ్‌ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరొకసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పల్లె రమేష్, మత్స్య శాఖ అధ్యక్షులు లక్క రమేష్, మండల నర్సయ్య పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు..

## ఎస్సై అంజనేయులు

కోనరావుపేట,ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసు నమోదు చేస్తామని ఎస్సై అంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం వట్టిమల్ల, గొల్లపల్లి, బావుసాయిపేట గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల కోడ్ అమలు పై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో గోడవలకు పాల్పడవద్దనీ, కేసులు పాలయి ఇబ్బందులు పడోద్దన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ ప్రజలు పూర్తిగా సహకరించాలన్నారు. ఎమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే 100 డయల్ చేసి సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుంటారని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, బ్యాంక్ లావాదేవీల పై ఏమైనా అనుమానాలు ఉంటే నేరుగా బ్యాంక్‌లో సంప్రదించాలన్నారు. ఎన్నికలు సజావుగా జరుగకుండా పాల్పడితే వారిని బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కసారి ఎన్నికల సమయంలో బైండోవర్ అయితే ప్రతి ఎన్నికల సందర్భంగా బైండోవర్ చేస్తారని అన్నారు. అందుకే వివాదాలకు దూరంగా ఉండి, ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై డి.అంజనేయులు కోరారు.ఆయనవెంట ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, కానిస్టేబుళ్లు ఉన్నారు.



# బిజెపి, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏంటో అభ్యర్థులను నిలదీయండి



మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చేసిన అభివృదిధ ఏంటో ఆ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రజలు నిలదీయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన డా.కల్వకుంట్ల సంజయ్‌కు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కాగా గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 60సం.లు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు చేసేందేమి లేదన్నారు. బిజెపి పార్టీ విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో ప్రయోజనం పొందాలని చూస్తుందని మండిపడ్డారు. సిలిండర్ ధర రూ.400ఉంటే బిజెపి ఎనిమిది ఏళ్ళ పాలనలో రూ.1200లకు చేసిందని, నిరుద్యోగులకు ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్య పెట్టారాన్నారు. రెండు పార్టీల నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మవద్దని సూచించారు. పది సంవత్సరాలుగా అన్ని రకాలుగా అదుకుంటుందని బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కాపీ కొట్టి మేము కూడ ఇస్తామంటున్నారు. ఈ ఎండ్ల పాలనలో ప్రజల సంక్షేమానికి కృషి చేయని పార్టీలు ఎన్నికలప్పుడు వస్తే ఇస్తామని చెబుతున్న ప్రతిపక్ష నాయకుల మోసపూరిత మాటలను నమ్మకండని తెలిపారు. మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని సిఎం కెసిఆర్ హాయంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారాని తెలిపారు. బిడీ కార్మికులకే కాకుండా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి నిరుపేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3వేలు అందించడం జరుగుతుందన్నారు. కష్టకాలంలో మీ అందరికి తోడున్నానని మీకు వెన్నంటే ఉంటున్నానని కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్‌లు నల్ల యమున, పీసు తిరుపతిరెడ్డి, కోరెపు రవి, బద్దం శేఖర్‌రెడ్డి, గడ్డం లింగారెడ్డి, ఎంపిటిసి పుల్ల చంద్రశేఖర్‌గౌడ్, ఎఎంసి డైరెక్టర్ కొమ్ముల రాజేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు ఐక్యతతో సంజయ్‌ని గెలిపించండి

## ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పిలుపు

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

ముదిరాజ్‌లు అందరూ ఐక్యతతో కారు గుర్తుకు ఓటు వేసి డా.కల్వకుంట్ల సంజయ్‌ని గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఓ మామిడి తోటలో తిరుమల నర్సింగ్ హోమ్ అధినేత డా.రాణవేని సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పాల్గొని మాట్లాడుతూ స్థానికంగా ఉండి ఎన్నో అభివృద్ధి పనులు చేయడంతో పాటు మీలో ఒకనిగా ఉన్నామని గుర్తుకు చేశారు. నా కుమారుడు సంజయ్ వైద్య వృత్తిలో ఉన్నా కూడా ప్రజలకు మరింత సేవా చేయాలని ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నాడాని గుర్తు చేశారు. అందరూ ఐక్యతతో కారు గుర్తుకు ఓటు వేసి డా.సంజయ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.ఆనంద్ బాబు, కోరుట్ల మున్సిపల్ వైస్‌చైర్మెన్ పవన్,



సర్పంచ్‌లు నేమూరి లత, జంగిటి అంజయ్య, కాట శ్రీధర్, సంగం సాగర్, ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షుడు పొనకంటి వెంకట్, నాయకులు నేమూరి నరేష్, మాజీ ఎంపిపి నేరేళ్ళ దేవేంధర్, పెంట లింబాద్రి, జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించి నియోజకవర్గంను అభివృద్ధిలో ముందుకు సాగనివ్వండి

## కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ – ప్రభాతవార్త :

ఈనెల 30న జరగనున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభర్థి జువ్వాడి నర్సింగరావు చేతి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కుస్తాపూర్, రత్నాపూర్, సిరిపూర్ గ్రామాలలో పర్యటించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేని అసమర్థుడని, అవినీతి పరుడని ఆయన సమయమంతా కుటుంబ ఆస్థులు పెంచుకోవడానికే సరిపోయిందని అంతేగాకుండా మరింత ఆస్థులు పెంచుకోవడం కోసం కొడుకు డా.సంజయ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించే విషయంలో పడి ప్రజలకు సంక్షేమం ,అభివృద్ధి కోసం ఏనాడు పట్టించుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మాజీ మంత్రి వర్ధినేని వెంకటేశ్వర్‌రావు కృషి ఫలితంగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు అయితే మూసివేతకు విద్యాసాగర్‌రావు కారకుడయ్యాడాని రైతులను నట్టే ముంచివేశాడాని తెలిపారు. ఈ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావును గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ మెనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే ప్రకటించినటువంటి మెనిఫెస్టోలోని ఆంశాలను కూడా తూచతప్పకుండా ఆమలు చేస్తామని కా ంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని తెలిపారు. ఇటీవల కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రస్తుత ఎంపి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ని పల్లెత్తు మాట కూడా అనకపోవడం ఆరెండు పార్టీల మధ్య రహస్య ఒప్పందాని ౖ బహిర్గతం చేసిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు జూటా పార్టీలేనని ప్రజలు ఇప్పటికైనా గుర్తించి కాంగ్రెస్‌కు ఓటు వేసి జువ్వాడిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



# ముస్లీంల మద్ధతు సంపూర్ణంగా కాంగ్రెస్ పార్టీకే



శంకరపట్నం, ప్రభాత వార్త:

తెలంగాణ ముస్లింల సంస్థ సంపూర్ణంగా కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇస్తున్నట్లు తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ (జేఏసి) మానకొండూరు నియోజకవర్గం కన్వీనర్ మహామ్మద్ రేహముద్ధిన్, కో కన్వీనర్ సయ్యద్ ఆరీఫ్ ప్రకటించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గత పది సంవత్సరాల నుండి కేసీఆర్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి తీర్చలేదని వారు ఆరోపించారు. మైనార్టీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులని అందించాలి కానీ ఎందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని వారు మండిపడ్డారు. ముస్లీం సముదాయానికి జనాభా ప్రతిపాదకన అన్ని రంగాలలో తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదని వారు ఆరోపించారు. పంచాయతీ నిధులు పంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని గత పది సంవత్సరాల నుండి ఎన్నోసార్లు ఆందోళన చేసిన నిమ్మకు నీరెంత్తినట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారన్నారు. ఎస్‌సి,ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం ఉన్నట్లుగానే ముస్లీం కోసం అత్యాచార నిరోధక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలన్నింటిలో చట్టబద్ధమైన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర సిఎం కేసీఆర్ ప్రధానమంత్రి మోడీ ముస్లీంలకు వ్యతిరేకంగా పరిపాలన కొనసాగిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ముస్లీలంతా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్ధతు పలకాలని వారు ముస్లీం సోదరులను కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జహీద్, మహమ్మద్ షాబీర్, సయ్యద్ ఆబిన్, మహమ్మద్ జుబేర్, మహమ్మద్ రియాజ్, షేక్ చాంద్, మిస్కిన్, షేక్ ఆరిఫ్, దావూద్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శుక్రవారం హెచ్‌ఎంగా ఎం. సాహితీ, డిఈవో గా ఎం. అక్షిత, ఎంఈవో గా ఎల్. తేజస్విని లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం వి. పద్మ విద్యార్థులలో మంచి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొంటే విద్యార్థులలో మంచి క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఇప్పలపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... అందరూ శ్రద్ధగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థి, ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విశ్వవిద్యాలయ అభివృద్ధిలో లైఫ్‌సైన్స్ విభాగాలు ప్రధాన భూమికపోషిస్తాయి

**- కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17 ప్రభాతవార్త :



విశ్వవిద్యాలయ అభివృద్ధి, న్యాక్ గ్రేడ్ సాధనలో లైఫ్‌సైన్సు విభాగాలు ప్రధాన భూమిక వహించాయని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బోటనీ విభాగ అధిపతి డాక్టర్ జి.లక్ష్మారెడ్డి అధ్యక్షతన "రీసెంట్ అడ్వాన్స్ ఇన్ బొటనికల్ రీసెర్చ్" అనే అంశంపై బోటనీ విభాగ సెమినార్ హాల్‌లో బోటనీ విభాగ పూర్వ విద్యార్థుల సంఘం, బోటనీ విభాగ సహకారంతో నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. న్యాక్, వేల్స్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందం విశ్వవిద్యాలయ గ్రీన్‌బెల్ట్‌ను అభినందించిందన్నారు. హెర్బల్, బొటానికల్ గార్డెన్‌లను నిర్మించుకుందాం అన్నారు. వివిధ సబ్జెక్టులు, విభాగాల మధ్య మల్టీ డిసిప్లిన్ అప్రోచ్ అవసరం అన్నారు. పరిశోధనలు మార్కెట్ కాబడాలని, విశ్వవిద్యాలయ పరిశోధనలు బయట సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. టీచర్, స్టూడెంట్ మధ్య రిలేషన్ బలహీన పడుతుందన్నారు. ఇది శుభపరిణామం కాదని, విద్యార్థులు ఎప్పుడూ టీచర్‌లతో ఇంటరాక్షన్ అవసరం అన్నారు. విశ్వవిద్యాలయ ఒప్పంద, పార్ట్‌టైం అధ్యాపకుల పరిశోధనలకు మంచి ఇండెక్స్ ఉందని కొనియాడారు. విభాగ పూర్వ విద్యార్థులు వార్షిక నివేదిక బొటానికను ఆవిష్కరి ంచారు. గౌరవ అతిథులు విశ్రాంత ఉపకులపతి ఆచార్య విద్యావతి మాట్లాడుతూ గొప్ప గురు పరంపర విశ్వవిద్యాలయంలో కొనసాగాలని అన్నారు. విద్యార్థులు తనను అభివృద్ధి చేసిన టీచర్‌ను మరువద్దని, బోటనీ విభాగంలోని పరిశోధనలు విస్తృతం కావాలని అన్నారు. విశ్రాంత ఆచార్యులు పూర్వపు పార్లమెంట్ సభ్యులు ఆచార్య సీతారాం నాయక్ మాట్లాడుతూ వివిధ పథకాల ప్రతిపాదనలు జాతీయ సంస్థలకు అందించినట్లు జాతీయ సేవా పథకం ట్రైనింగ్ సెంటర్‌కూడా అనుమతి వచ్చినట్లు తెలిపారు. ఈ సదస్సులో లక్నో సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య నవీన్‌కుమార్ అరోరా కీలక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్ఎం.రెడినడ, ఆచార్య సి.మనోహరాచారి, ఆచార్య వి.తిరుపత య్యతో పాటు విశ్రాంత ఫ్యాకల్టీ ఆచార్య ఎ.సదానందం, ఆచార్య ఎన్.రామస్వామి, ఆచార్య కృష్ణారెడ్డి, డాక్టర్ సురేఖ, విభాగ ఆచార్యులు పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ఆచార్య మహ్మద్ ముస్తఫాతోపాటు ఒప్పంద అధ్యాప కులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధ కులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అభ్యంతరకర పోస్టులు పెడితే చర్యలు తప్పవు : ఎస్ఐ రాజేష్



రుద్రంగి ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే చర్యలు తప్పవని ఎస్ఐ రాజేష్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల నియమావళిపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ఎస్ఐ రాజేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతగా జరిగేలా సహకరించాలన్నారు. సోషల్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగేంద్రునికి పూజలు

పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త

నాగుల చవితి పురస్కరించు కుని పరకాల పరిసర ప్రాంతాల్లోని ప్రజలు శుక్రవారం నాగేంద్రునికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహి ంచారు. ప్రతిఏటా దీపావళి తరు వాత కార్తీక మాసంలో వచ్చే తొలి పండుగ నాగులచవితి సందర్భంగా భక్తులు నాగేంద్రుడు కొలువుండే పుట్టల్లో ఆయనకు ప్రీతిపాత్రమైన పాలు, గుడ్లు వేసి నాగేంద్రునికి మొక్కులు తీరుస్తారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులు పొలం పనులకు వెళ్లే సమయంలో పాములు, విషపురుగులు తమకు ఎటువంటి హానీ చేయ కూడదని మొక్కుకుంటారు. అలాగే పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయం పుట్టలో ప్రజలు పాలు, గుడ్లు వేసి నాగేంద్రునికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాంతాల్లోని పుట్టల వద్ద భక్తులతో కిటకిటలాడాయి.

# ఘనంగా కార్తీక మాసం పూజలు

పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త


పరకాల పట్టణంలోని భవానీ సహిత కుంకు మేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి శుక్రవారం సందర్భంగా పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను అర్చకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. నాగుల చవితి కూడా ఇదే రోజు కావడంతో పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున మహిళలు నాగ దేవునికి పుట్టలో పాలు పోసి దీపాలను వెలిగించారు. అదేవిధంగా తులసి, మారేడు, మేడి, ఉసిరి, తెల్ల జిల్లేడు వృక్షాల వద్ద దీపాలను వెలిగించి నైవేద్యం సమర్పించారు.

**కార్తీక మాసంలో అన్నదానం పుణ్యకార్యం..**



కార్తీక మాసంలో శివాలయాలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్యకార్యం అని శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆలయంలో పట్టణానికి చెందిన శ్రీధర్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివాలయాల వద్ద స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచి పుణ్యకార్యమని ఆయన తెలిపారు.

# రాహుల్ గాంధీకి మామునూరులో ఘనస్వాగతం పలికిన నాయిని



ప్రభావార్త– సుబేదారి:

రాహూల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ వరంగల్ తూర్పు నియోజకవర్గం వస్తున్న నేపథ్యంలో మామునూరు ఎయిర్‌పోర్టులో హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మాజీ మంత్రి కొండ సురేఖ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన పాదయాత్ర, కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడలు



ప్రభాతవార్త– సుబేదారి:

హన్మకొండ జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాల మేరకు క్రీడా పోటీలు నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన క్రీడాకారులకు ఎస్‌వీఈఈపి(సిస్టమ్యాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ప్రోగ్రామ్ ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచి ఓటింగ్‌పై అవగాహన కల్పించడానికి ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ గుగులోతు అశోక్‌నాయక్, క్రికెట్ కోచ్ అఫ్జల్, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ నాగులమ్మ దేవాలయంలో ఘనంగా నాగుల చవితి పూజలు

**-నాగులమ్మ పుట్టకు మహిళల పూజలు**

**-నాగులమ్మతల్లి నామస్మరణతో మార్మోగిన నాగులమ్మ ఆలయం**



మంగపేట రూరల్ ప్రభాతవార్త:

వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారి ఆలయం నాగుల చవితి పర్వదిన పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారు జాము నుండే భక్తులతో కిటకిటలాడింది. భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగులమ్మ పుట్టకు, కంక నాగుల పుట్టకు పాలు పోసి, పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టూ ప్రక్కల ఉన్న రాజుపేట, రామణక్కపేట, బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, వాడగూడెం, పాలయిగూడెం, వాగొడ్డుగూడెం తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవడంతో ఆలయ ప్రాంగణం నిండి పోయింది. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి వచ్చిన భక్తులకు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**-పిఏసిఎస్ సిఈఓ ఎడ్ల సతీష్**

**-పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**



కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి(కే) ఆధ్వర్యంలో కాటారం మండలంలోని రేగులగూడెం, శంకరాంపల్లి, ధన్వాడ, కొత్తపల్లి గ్రామాల్లో వరిధ్యాం కొనుగోలు కేంద్రాలను సీఈఓ ఎడ్ల సతీష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపో వద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈకార్యక్రమంలో రైతులు మధుసూదన్, నగేష్, లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాస్, సమ్మయ్య, సుధాకర్ రావు, ఏఇఒ దివ్యజ్యోతి, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వారసత్వ ఉద్యోగాలు పునరుద్ధరణ చేసింది కేసిఆర్





- ఈ సారి అధికారంలోకి వస్తే ఆదాయ పన్ను రద్దు చేయిస్తాం
- టిఆర్ఎస్ పుట్టక ముందే ఓపెన్‌కాస్ట్ గనులు వచ్చినాయి
- సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకున్నది టిబిజికెఎస్సే
- బిఆర్ఎస్‌తోనే సింగరేణి మనుగడ
- ఓసిపి 5లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ వెల్లడి
- పాల్గొన్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో రద్దు చేసిన వారసత్వ ఉద్యోగాలు కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తిరిగి వారసత్వ ఉద్యోగాలు పునరుద్ధరణ జరిపింది కెసిఆర్ అని టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం ఓసిపి 5లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి సంస్థలో మొదటి నుంచి కొనసాగుతున్న వారసత్వ ఉద్యోగాలను రద్దుచేసిన జాతీయ కార్మిక సంఘాలు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత, సిఎం కెసిఆర్ సింగరేణి కాలరీస్ ఏరియాలలోని కార్మికుల కష్టాలు చూడలేక నిరుద్యోగుల వేదనను తీర్చడానికి వారసత్వ ఉద్యోగాలు కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరణ చేశారని ఆయన తెలిపారు. అలాగే ఈసారి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయిస్తామని వెంకట్రావ్ హామీ ఇచ్చారు. సుమారు అయిదున్నర దశాబ్దాల పాటు సింగరేణిలో కొనసాగిన జాతీయ కార్మిక సంఘాలు ఇప్పుడు ఏదో చేస్తామని ఉరుకులు పరుగులు తీయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రానున్న కాలంలో సింగరేణి సంస్థ మనుగడతో ఉండాలంటే బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్రంలో విజయం సాధించాలని, మూడవ సారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కెసిఆర్ కావాల్సిందేనని వెంకట్రావ్ అభిప్రాయపడ్డారు. సింగరేణి సంస్థకు చెందిన గుండెకాయ లాంటి నాలుగు బొగ్గు బ్లాక్‌లు శ్రావణపల్లి, కోయగూడ, కెకె 5, సత్తుపల్లి తదితర బొగ్గు బ్లాక్‌లు కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలం వేయాలని నిర్ణయిస్తే బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) మూడు రోజుల పాటు నిరవధికంగా సమ్మె చేసి అడ్డుకున్నది టిబిజికెఎస్ అని వెంకట్రావ్ గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితులలో సింగరేణి సంస్థ లాంటిప్రభుత్వ రంగ సంస్థలు స్వశక్తితో బ్రతికి బట్ట కట్టాలంటే తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని, కెసిఆర్ లాంటి ముఖ్యమంత్రి ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రి కావాలని, అందుకోసం కార్మికులు, వారి కుటుంబీకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.

### కార్మికుని బిడ్డగా ఉంటున్నాను... మరోసారి ఆదరించండి
### - ఎమ్మెల్యే కోరుకంటి చందర్

తాను సింగరేణి కార్మిక కుటుంబం నుంచి వచ్చిన ఒక కార్మికునికి కుమారుడనని, మరోసారి నన్ను మీరంతా ఓటు వేసి ఆదరించాలని కోరుకంటి చందర్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తనవంతు బాధ్యతగా తాను పాల్గొని జైలుకు కూడా పోయానని, ఒకసారి ఎమ్మెల్యేగా తనకు కొంత అనుభవం వచ్చిందని, ఈ సారి నన్ను ఆశీర్వదిస్తే మరింత నా కార్మి కుటుంబాలకు సేవలు చేసే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ సారి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను రెండవసారి ఎమ్మెల్యేగా చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని చందర్ కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, గంగ్ర దామోదర్ రావు, దేవ వెంకటేశం, బాలరాజ్‌కుమార్, జావెద్ పాషా, మండ రమేష్, మాదాసు రామ్మూర్తి తదితరులున్నారు.

## వేములవాడలో బిజెపి గెలుపు ఖాయం

- జయవరం, లింగంపల్లి, హనుమాజీపేటలో వికాస్ రావు ఇంటింటా ప్రచారం

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా, బిజెపి అభ్యర్థి వికాస్ రావు గెలుపు ఖాయం అయ్యేలా కనిపిస్తుంది. ప్రచారానికి ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. వేములవాడ రూరల్ గ్రామమైన జయవరం, లింగంపల్లి, హనుమాజీపేట గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ప్రతి గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలపై వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఊరు వాడ ఏకమై ఆయనకు మద్ధతు పలుకుతున్నారు. ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి చేస్తానని, ఈ సారి తనకు అవకాశం కల్పించి, ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను ఎమ్మెల్యేగా అయిన తరువాత వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హనుమాజీపేట నక్కవాగు వద్ద బ్రిడ్జీ నిర్మాణం చేపడుతానని ప్రజలకు తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా ఎన్నో




సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ సారి బిజెపి అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే అన్ని పనులు పూర్తి చేస్తానని అన్నారు. ప్రజలు ఆదరించి, బిజెపికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తోంది : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

- పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం



**కోరుట్ల, ప్రభాతవార్త:** రాబోయే శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఘన విజయం సాధించబోతున్నాడని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సంజయ్‌కుమార్ సతీమణి దీప్తిరావులు అన్నారు. పట్టణంలోని 13వార్డులో దీప్తి, పలు మజీద్‌లో ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో సారి అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భారతదేశంలో ముందు నిలుపుతాడన్నారు. ఈ ఎన్నికల్లో సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్జీతో గెలుపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన ్నం అనీల్, కార్యదర్శి గుడ్ల మనోహర్, కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ గంగ్ర శిల్పలతో పాటూ పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో
## గాయత్రి విద్యార్థులకు పతకాలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 8వ సిఎస్ఆర్ఐ కప్ 2023లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన జి.హర్షిత (8వ తరగతి), కె.గౌతం 5వ, ఎం.కేశవ్ (4వ)లు గోల్డ్ మెడల్స్, పి.అశ్విత్ (6వ), బి.మనీష్ (4వ), ఆర్.దివిజ (5వ), కె.హర్షితలు సిల్వర్ మెడల్స్, పి.గౌతం, శ్రీవిద్య, నాగవర్ధన్, శ్రైత్రిక, మన్విత్, నవనీత్, సహానాలు కాంస్య పతకాలు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఆత్మ రక్షణ ఎలా చేసుకోవాలనే విషయం పట్ల అవగాహన కల్పించాలనే ఆలోచనతో పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పతకాలను సాధించిన విద్యార్థులను, కరాటే మాస్టర్ రామస్వామిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, నవీన్ తదితరులున్నారు.

### శిక్షణ కేంద్రాలను పరిశీలించిన
## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



మొదటి పేజి తరువాయి..

సిరిసిల్ల నియోజకవర్గం సంబంధించిన సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శిక్షణ కోసం వచ్చే ఎన్నికల పోలింగ్ సిబ్బందికి అక్కడే ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియెగించుకోనేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్షేత్ర పరిశీలినలో జిల్లా కలెక్టర్ వెట రిటర్నింగ్ అధికారులు అనంద్ కుమార్, మధు సూదన్, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి పిబి శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సిరిసిల్ల తహశీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ పై సిరిసిల్ల రిటర్నింగ్ అధికారి అనంద్ కుమార్, సిపివో పిబి శ్రీనివాస్ చారి సంబందిత అధికారులతో చర్చించారు.

## విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

- స్వీప్ జిల్లా అధికారి కె. లక్ష్మి నారాయణ




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటరు అవగాహన కార్యక్రమం స్వీప్ జిల్లా అధికారి కె.లక్ష్మి నారాయణ నిర్వహించారు. నవంబర్ 30న జరుగనున్న శాసన సభ ఎన్నికల పోలింగ్ సందర్బంగా విద్యార్థుల పాత్ర కీలకమైందని అందుకే అర్హులైన వారందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారి కె.లక్ష్మి నారాయణ అన్నారు. జిల్లా స్వీప్ ఆద్వర్యంలో మెడికల్ కళశాల విద్యార్థులకు ఓటరు అవగాహన కార్యక్రమంను జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచనలతో జిల్లా స్వీప్ అధికారి కె.లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ జిల్లా సహాయక అధికారి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఏవో శ్రీనివాస్‌గౌడ్, దేవేంధర్‌రెడ్డి, స్వీప్ జిల్లా సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, డా.సుధీర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగం సి విజిల్, ఓటర్ హెల్ప్‌లైన్ ఆప్‌ల డౌన్‌లోడ్, 1950 తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# బ్యాలెట్ యూనిట్‌పై రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహన

మొదటి పేజి తరువాయి...






శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో కరీంనగర్, హుజురాబాద్ నియోజకవర్గాల కొరకు అదనపు బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ.. అక్టోబర్ 20, 2023న నిర్వహించిన మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను ద్వారా 2674 బ్యాలెట్ యూనిట్లు, 2089 కంట్రోల్ యూనిట్లు, 2054 వివిపాట్‌లను కరీంనగర్ 390, చొప్పదండి 327, మానకొండూర్ 316, హుజురాబాద్ 305 పోలింగ్ కేంద్రాల కొరకు 125 శాతం బియూ, 125 శాతం సియు, 140 శాతం వివిపాట్‌ల చొప్పున పంపిణీ చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నవంబర్ 15న జరిగిన నామినేషన్‌ల ఉపసంహరణ అనంతరం కరీంనగర్ నియోజకవర్గంలో 27 మంది అభ్యర్థులు, హుజురాబాద్ నియోజకవర్గంలో 22 మంది, మానకొండూర్ నియోజకవర్గంలో 10 మంది, చొప్పదండి నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ఒక్క బ్యాలెట్ యూనిట్ ద్వారా 16 మంది అభ్యర్థులు మాత్రమే ఓటు వేసే అవకాశం ఉందని, కరీంనగర్, హుజురాబాద్‌లలో అభ్యర్థులు అదనంగా ఉండడంతో అందుకు అనుగుణంగా జిల్లాలో నిలువ ఉంచిన 1003 బ్యాలెట్ యూనిట్‌లకు ర్యాండమైజేషన్‌ను నిర్వహించి కరీంనగర్‌కు 488, హుజురాబాద్‌కు 382 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ర్యాండమైజేషన్ అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోడౌన్‌లో ర్యాండమైజేషన్ క్రమ సంఖ్య ఆధారంగా వేరు చేసి నియోజకవర్గాల పంపిణీ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్, హుజురాబాద్ నియోజకవర్గాలలోని ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయవలసి ఉన్నందున, రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్‌కుమార్, పార్టీట ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి నాంపెల్లి శ్రీనివాస్, సిపిఐ(ఎం) మిల్కూరి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎస్‌కే.సిరాజ్ హుస్సేన్, బీఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందినటువంటి విద్యార్థులు విద్యార్థి మంతన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రం పట్ల చాలా అవగాహన ఉండాలని, అందులోని విషయాలను సముచితంగ, సమగ్రంగ తెలుసుకోవాలని, తద్వారా పోటీ పరీక్షలలో విజయాలను సులువుగా సాధించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్‌లో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బొల్ల సాయి హర్షిత్ 6వ తరగతి, కె.సాయి ఆశ్రిత్ 7వ తరగతి విద్యార్థులు అసమాన ప్రతిభను కనబర్చడమే కాకుండా నిర్ణేతల యొక్క ప్రశంసలు పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైరని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి రాష్ట్ర స్థాఇలోను విజయపరంపరను కొనసాగించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైజ్ఞానిక శాస్త్రం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేగవంతంగా వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు

**- 19 కేంద్రాల్లో 60వేల క్వింటాళ్ళ ధాన్య సేకరణ**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు వేగవంతంగా నడుస్తున్నాయి. సింగిల్‌విండో ఆధ్వర్యంలో నడుస్తున్న 12 కేంద్రాల్లో ఇప్పటి వరకు 41వేల క్వింటాళ్ళు, ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న 05 కేంద్రాల్లో 15వేల క్వింటాళ్ళు, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 02 కేంద్రాల్లో 7వేల క్వింటాళ్ళ ధాన్యం సేకరణ జరిగినట్లు ఆయా కేంద్రాల నిర్వాహకులు సీఈఓ కాటం నర్సయ్య, ఏపీఎం మట్టెల సంపత్, ఇంచార్జీ కూనచ్చుల మహేందర్‌లు శుక్రవారం రోజున ప్రభాతవార్తకు తెలిపారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సదరు కేంద్రాల నిర్వాహకులు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలిస్తున్నట్లు వారు తెలిపారు. తరలించిన రైతుల ధాన్యానికి అమౌంట్‌ను కూడా సకాలంలో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేయాలి

**- విద్యార్థి రాయబారులు తమ కళాశాలల్లో ఎన్నికల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**




**కరీంనగర్ ప్రభాతవార్త:** ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటేసేలా అవగాహన కల్పించాలని, విస్తృత ప్రచారం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జూనియర్ కలాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు కలిపి ఓటరు అవగాహన కోసం నిర్వహించిన ప్రత్యేక వర్క్ షాప్, స్వీప్ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పాల్గొన్నారు. రానున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భారత ఎన్నికల సంఘం సూచించిన మేరకు ఓటు ప్రధాన్యతను గురించి తల్లితండ్రులు, కటుంబ సభ్యులు, ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండ నిర్భయంగా, స్వేచ్ఛగా నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. చదువుతోపాటు ప్రజాస్వామ్యంపై అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా గుర్తించబడి, భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటును సద్వినియోగం చేసుకోలేనప్పుడు, ప్రశ్నించే హక్కును కోల్పోతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తరువాత విద్యార్థులందరూ మరికొంత మందికి ఓటు హక్కును గురించి వివరించాలని కోరారు. భవిష్యత్తులో ఓటు హక్కు పొందే విద్యార్థులు తర్వాతి ఎన్నికలలో మంచి వాతావరణం ఏర్పాటు చేయడానికి దోహదపడతారని, అంతేకాకుండా ప్రస్తుత ఎన్నికలో ఓటింగ్ శాతం పెంచడానికి తోడ్పడుతారని, నిజాయితీతో ఓటింగ్ జరగడంలో తగు పాత్ర వహిస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 100 కళాశాలకు సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రామాచారి, జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి జగన్ హహన్ రెడ్డి, అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో

# రెండవస్థానం పొందిన పారమిత విద్యార్థి



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** ఈనెల 15, 16వ తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సిసిఆర్‌టి(సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్స్ అండ్ ట్రేనింగ్)లో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో కరీంనగర్‌లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10వ తరగతికి చెందిన అప్పనగారి హరిశేషు గాత్ర సంగీత పోటీలలో బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ్రతిభ కనబరిచి రెండం బహుమతిని పొందాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ముఖ్యఅతిధిగా విచ్చేసిన కార్యక్రమంలో హరిశేషు మెమెంటో, సర్టిఫికేట్, రూ.1000 నగదు బహుమతిని అందుకున్నాడు. రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి పొందిన హరిశేషు, గైడ్ టీచర్స్ వడిగేపల్లి రంగాచార్యులు, జితుమణి శర్మలను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్త రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

**-ఎన్నికల నిబంధన మేరకు విధులు నిర్వర్తించాలి**

**- ఎన్నికల సాధారణ పరిశీలకులు జగదీష్ సొన్ కర్**



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** ఎన్నికలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం అని ఎన్నికల సాధారణ పరిశీలకులు జగదీష్ సొన్ కర్ అన్నారు.శుక్రవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు జగదీష్ సోన్ కర్ మాట్లాడుతూ పరిశీలకులు కంట్రోల్ పని చేస్తారని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో వీరు నిస్పక్షతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజు ఎన్నికల సంఘం నియమావాళిని ఎవరైన అతిక్రమిస్తున్నారా అనే అంశాలను సూక్ష్మ పరిశీలకులు పరిశీలించాలన్నారు.మాక్ పోల్ నిర్వహణ,ఓటర్ల గుర్తింపు ఓటర్‌కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్ధేశించిన కార్డుల ప్రకారం జరుగుతుందని లేనిది పరిశీలించాలన్నారు.పోలింగ్ ప్రకియా సజావుగా సాగుతోందా లేదా ఎక్కడైన సమస్యలు ఉన్నాయా,ఎన్నికల నియమావళి అమలు తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలన్నారు.ఎవరైన నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు.పోలింగ్ రోజున పరిశీలించిన అంశాలను వారికి ఇచ్చిన ఫార్మాట్‌లో నింపి అబ్జర్వర్‌కు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమంపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు..




**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల బాలుర ప్రాథమిక పాఠశాలలో జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలోని ఉన్నత పాఠశాలలోని ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు, అదే విధంగా ప్రాథమిక పాఠశాల స్థాయి జమ్మికుంట మండలంలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు వేదికల వద్ద స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు జిల్లా పరిశీలకులుగా పి. వినయ్‌ధర్, రాజు, ఎం. సరిత, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తప్పకుండా ఈ యొక్క ఉన్నతి ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు పైన నేడు తెలుసుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధిగా పాఠ్య ప్రణాళికలను, పీరియడ్ ప్రణాళికలను సిద్ధం చేసుకుని రేపు రాబోయే రోజులలో పరిశీలకులు పాఠశాల సందర్శనకు వచ్చినప్పుడు రికార్డులన్ని సిద్ధం చేసుకుని చూపాలని తెలిపారు. నేటి వరకు జరిగిన ప్రగతిని కూడా విశ్లేషణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు కోర్స్ డైరెక్టర్లుగా ఆకుల సదానందం, మిడిదొడ్డి సమ్మయ్య, మండల నోడల్ అధికారి జె. పద్మ, కాంప్లెక్స్ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, శిక్షణ రిసోర్స్ పర్సన్ లుగా ఉమ్మారెడ్డి, వేణుగోపాల్ చారిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జనసంద్రమైన జమ్మికుంట పట్టణం..

### సిఎం కేసీఆర్ రాకతో కార్యకర్తల్లో పెరిగిన జోష్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా సిఎం కేసీఆర్ హజరై ప్రసంగించగా ఆయన ప్రసంగంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని నింపింది. జమ్మికుంట పట్టణం నేల ఈనిందా అనే రీతిలో జనసంద్రంగా మారింది. గులాబీ శ్రేణుల్లో సిఎం కేసీఆర్ ప్రసంగం జోష్ నింపింది. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ కు భారీ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి డబ్బు చప్పుళ్ళతో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పెద్ద ఎత్తున జనంతో పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి అలాగే జమ్మికుంట హుజురాబాద్ పట్టణాల నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సిఎం కేసీఆర్ కు ఘన స్వాగతం పలికి సభను విజయవంతం చేసేందుకు బిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు, నాయకులు కృషి చేశారు. రాములమ్మ పాటతో నాయకులు, కార్యకర్తలు స్టెప్పులు వేశారు. సిఎం కేసీఆర్ జమ్మికుంటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇదే ఉత్సాహంతో ఎన్నికల ప్రచారం కొనసాగించి హుజురాబాద్ ను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. కథనోత్సాహంతో కదం తొక్కుతున్నారు. హుజురాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయడానికి పార్టీ శ్రేణులు అభిమానులు ఉర్రూతలూ ఊగారు. భారీ జన సమీకరణ చేసి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేశారు. ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం అవడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో పెరిగింది.

## డాక్టర్ కవ్వంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

### ఊటూరు ఎంపీటీసీ, ఉపసర్పంచ్, యువకులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల పరిధిలోని ఊటూర్ ఎంపీటీసీ గోపు మమత, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, కనుకుట్ల శృతిమధు, ఊటూర్ సింగిల్‌విండో డైరెక్టర్ మల్లేష్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో శుక్రవారం చేరారు. వన్నారం గ్రామానికి చెందిన తాడికల్ సింగిల్‌విండో మాజీ చైర్మన్, ప్రస్తుత డైరెక్టర్ పోలాటి హన్మంతరావు, అలాగే వెల్ది గ్రామానికి చెందిన శ్రీకాంత్, శ్రీనివాస్, పలు గ్రామాలకు చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, యువకులకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. జరగనున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల ఆదరణతో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల పక్షాన అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీకే ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, గస్కంటి సంపత్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు దిశా నిర్దేశం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పిల్లల కోసం తొలిమెట్టులో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు దిశా నిర్దేశం కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ పొందిన వాలంటీర్లు తమకు కేటాయించిన స్కూళ్లలో పాఠాలు బోధించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రాథమిక విద్య చదువుతున్న విద్యార్థులకు చదవడం రాయడం వంటివి మాత్రమే కాకుండా భవిష్యత్తులో మంచిగా రాణించడానికి అవసరమైన నైపుణ్యాతలను పెంచి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ధర్మపురి, అధ్యాపకులు శ్రీవల్లి, అంజనేయులు, వాణి, ఆదివిష్ణు, శ్రావణ్, బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్‌లతో పాటు తదితర అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త** మండల కేంద్రంతో పాటు మండలంలోని గన్నారం, ఊకల్, సూర్య తండ, ఏకే తండా గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాన కాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పిఏసిఎస్, సీఈఓ సోమి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం రూ.2203, సీ-గ్రేడ్ రూ.2183 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఐత మల్లేష్, రైతులు మచ్చ ప్రసాద్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## పోలీసుల అదుపులో పివిజిల్లా సాధన కమిటీ నాయకులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పాత తాలూకా పరిధిలోని 13మండలాలను కలుపుకుని, స్వర్గీయ ప్రధాని పివి నర్సింహరావు పేరున హుజూరాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య ఉద్యమాలు జరుగుతున్నాయి. శుక్రవారం హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో జరుగుతున్న బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వస్తుండడంతో సాధన కమిటీ నాయకులు సభలో ఎక్కడ నినాదాలు చేస్తారో.. అడ్డుకుంటారోనన్న అనుమానంతో హుజూరాబాద్ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున పివిజిల్లా జెఏసి నాయకులను ముందస్తుగా అరెస్టు చేసినట్లు తెలిసింది. పోలీసులు వారి ఇండ్ల వద్దకు వెళ్లి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వారి కుటుంబీకులు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో జిల్లా సాధన కమిటీ జెఏసి కన్వీనర్ భీమోజు సదానందం, స్టీరింగ్ కమిటీ సభ్యులు వేల్పుల రత్నం, పోడిశెట్టి వెంకటరాజులు ఉన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తున్న జెఏసి సాధన కమిటీ నాయకులను హుజూరాబాద్ పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం అని ప్రజాసంఘాల నేతలు తప్పు పట్టారు. జిల్లా సాధన నాయకులను పోలీసులు అరెస్టు చేసారన్న విషయం తెలుసుకున్న జెఏసి హుజూరాబాద్ కమిటీ చైర్మన్ ఆవునూరి సమ్మయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్లాల ఈశ్వర్‌రెడ్డి, కొత్తూరి రమేష్‌లు పోలీసుల అరెస్టును తీవ్రంగా ఖండించారు. తక్షణమే అరెస్టు చేసిన నేతలను విడుదల చేయాలని జెఏసి ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేసారు.

## కాంగ్రెస్ నేతల ఇంటింటా ప్రచారం..



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ 500లకు, ఐదు లక్షలతో ఇందిరమ్మ పేరుతో ఇండ్ల నిర్మాణం, రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా తో పాటు ఆరు గ్యారంటీలను అందిస్తుందని వివరించారు. రేపు జరగబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ విండో చైర్మన్ బొంగోని శంకర్, నారాయణ, మాజీ సర్పంచులు తాళ్ళపల్లి సమ్మయ్య, పానుగంటి మధుకర్, మాజీ ఉప సర్పంచ్ దుర్గం బిక్షపతితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### -కొయ్యూర్ విద్యుత్ ఏఈ సంపత్ యాదవ్

**మల్హర్‌రావు, నవంబర్ 17, ప్రభాతవార్త** విద్యుత్ శాఖ కాటారం సబ్ డివిజన్ కేంద్రమైన కాటారం 132కేవి సబ్ డివిజన్ మరమ్మతుల దృష్ట్యా మండలంలోని కొయ్యూరు, రుద్రారం, మల్లారం, పెద్దతూండ్ల, తాడిచర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు నేడు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సింగిల్ ఫేస్ సప్లై మాత్రమే ఉంటుందని కొయ్యూర్ విద్యుత్ ఏఈ సంపత్ యాదవ్ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయానికి వినియోగించే త్రీఫేస్ సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కావున వ్యవసాయాదారులు, వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# ప్రతి ఒక్కరం ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం




పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధు మోహన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ప్రతీ ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి మధు మోహన్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో అయ్యప్ప స్వామి టెంపుల్ వెనుక వైపు నుంచి కోర్టు చౌరస్తా, మసీద్ చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా అమర్ చంద్ కళ్యాణ మండపం వరకు దివ్యాంగులు, వయో వృద్దులు, ట్రాన్స్ జెండర్‌లతో ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో మన పాలకులను మనమే మన ఓటు హక్కుతో ఎన్నుకోవడం జరుగుతుందని, నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో ప్రతీ ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదాన్ని పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, దివ్యాంగులు, వయోవృద్దులు, ట్రాన్స్ జెండర్‌లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం

- సింగరేణి కార్మికులు దీవెన యాత్రలో మక్కాన్‌సింగ్ హామీ
- సాదారంగా ఆహ్వానించిన 2ఎ కార్మికులు
- పాల్గొన్న ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన స్వంత ఇంటి కలను నెరవేరుస్తానని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కార్మికులకు హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల దీవెన యాత్రలో భాగంగా శుక్రవారం ననాడు సింగరేణి సంస్థ ఆర్జీ 1 ఏరియా 2ఎ గనిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. జీడికె 2ఎ ఇంక్లయిన్ మొదటి షిఫ్ట్‌లో కార్మికులను కలిసి ఓటు వేసి అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ కార్మికులతో కలిసి మాట్లాడారు. అనంతరం రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేండ్లలో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, తెరాసా అనుబంధ కార్మిక సంఘం టిబిజికెఎస్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. అదేవిధంగా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల ఆదాయ పన్ను మినహాయింపు చేస్తామని, కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని, దాంతో పాటుగా కార్మికుల శ్రేయస్సు కోసమే పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు, ఎఐటియుసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్మికులు అధిక సంఖ్యలో కార్మికులున్నారు.



# ఎన్ని సంవత్సరాలు మభ్య పెడతారు

కెటిఆర్‌కు బిజెపి అభ్యర్థి వికాస్ రావు సూటి ప్రశ్న

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనర్సింహా రావును గెలిపిస్తే నియోజక వర్గాని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని మంత్రి కెటిఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఎన్ని సంవత్సరాలు మభ్య పెడుతారని వేములవాడ నియోజక వర్గ బిజెపి పార్టీ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. చందుర్తి మండలంలో బండపల్లి, ఎనగల్, జోగాపూర్, దేవుని తండా, ననుగుల, మర్రిగడ్డ, లింగంపేట, రామారావుపల్లి, కిష్టంపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస రావు మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో వేములవాడకు ఎన్నడూ రాని కెటిఆర్ ఎన్నిక సమయంలో వచ్చి వేములవాడ నియోజక వర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామనడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ప్రతి సారి కెటిఆర్ వేములవాడ తనకు రెండు కన్ను అని మాట్లాడటం జరుగుతుందని, ఇప్పటి వరకు వేములవాడలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. రాజన్న క్షేత్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, రాజన్న పేరులో ముందుందని, అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. గ్రామాల్లో బుక్ షాపుల కన్నా బెల్ట్ షాపులే అధికంగా కనిపిస్తున్నాయని, యువతకు ఉద్యోగాలు లేక చెడు దారిన పడుతున్నారని అన్నారు. ప్రతిమ ఫౌండేషన్ తరుపున ఇప్పటికే వేములవాడ నియోజక వర్గంలో అన్ని గ్రామాల్లో శుద్ధ జల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు, కుల వృత్తులకు పరికరాలు అందజేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి మండలంలో వృత్తి నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి బిజెపికి ఓటు వేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లో వందలాది మంది మహిళలు మంగళ హారతులు, డప్పు చప్పుళ్లతో వికాస్ రావుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సెస్‌మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, బిజెపి నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, రాకేష్, మోకిలే విజయేందర్, అంబాల శ్రీకాంత్, తీపిరెడ్డి మనోహర్ రెడ్డి, సతీష్, తిరుపతి తదితరులున్నారు.



# కెసిఆర్ చెప్పిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏమైంది



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం సందర్శించిన రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వార్డుల్లో ఉన్న పేషంట్లను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఏర్పాటు చేస్తానని చెప్పిన కెసిఆర్ ఆ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏమైందని ప్రశ్నించారు. రక్తాన్ని చెమటగా మార్చి పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కరువైందని అన్నారు. ప్రభుత్వం మారితేనే ఈ ప్రాంతం బాగుపడుతుందని, ఈ సారి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఆయనతోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# మహోదయ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మాట్లాడుతూ భారత దేశ మొదటిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవంగా జరుపుకుంటామని, పిల్లలే దేశానికి నిజమైన శక్తిగా, సామాజానికి పునాదిగా నెహ్రూ భావించారని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దడానికి మా వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమటం స్వప్న, బీరెల్లి రస్మిత, ఏనుగుల రేణుక, మెంగళి కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయి

విలేకరుల సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి కుమారస్వామి



గోదావరిఖని, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్‌టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి కుమారస్వామి అన్నారు. శుక్రవారం ఆయన గోదావరిఖని పట్టణ ఐఎన్‌టియుసి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆశించిన ఫలితాలు అందక ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగ యువకులు, రైతులు ఆవేదన చెందుతున్నారని, కెసిఆర్ ప్రజావ్యతిరేక పాలన, పూర్తిగా కుటుంబ పాలనగా తయారైందని ఆయన ఆరోపించారు. ఈ ప్రాంతంలోని పెద్దపల్లి, మంథని, రామగుండం, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల తదితర నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ధర్మం ముందు అధర్మం నిలబడదని ఆయన ఉదహరించారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, టి.యుగేందర్, బొమ్మక రాజేష్, మాలెం మధు, బోయిని మల్లేష్, సుతారి లక్ష్మణ్ బాబు తదితరులున్నారు.

## గోదావరిఖనిలో ఫ్లాగ్ మార్చ్



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో గోదావరిఖని వన్‌టౌన్, సబ్ డివిజన్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురి కాకుండా ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలని ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్‌తోపాటు తదితరులున్నారు.

## పోలింగ్ సెంటర్‌లలో ఓటర్లకు సౌకర్యాల కల్పన



మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని అన్ని పోలింగ్ సెంటర్‌లలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని రకాల సౌకర్యాలను జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి పమేలా సత్పతి అదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నామని మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు తమ సిబ్బందితో పలు సెంటర్‌లను అయన పరిశీలించారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల గాంధీనగర్ పోలింగ్ సెంటర్‌లను సందర్శించి మెట్లు, ర్యాంపు, ఎలక్ట్రికల్ లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదోడ్లు, తదితర మౌళిక సదుపాయలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వెలుతురు లేని గదులల్లో నిండిగా వెలుతురు ఉండేలా ఎలక్ట్రికల్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్, మున్సిపల్ ఎఇ రాజేశం, గంగాధర ప్రాజేక్టు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడి ఉపాధ్యాయిని దండే మల్లిశ్వరి, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఒక్కసారి ఆశీర్వదించండి అసెంబ్లీకి పంపండి

## నియోజకవర్గ అభివృద్ధిచేసి చూపిస్తా

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే మానకొండూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సదాశివపల్లి, ముంజంపల్లి, గట్టుదుద్ధనపల్లి, శంషాబాద్ గ్రామాలలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ పథకాలపై ప్రజల్లోకి తీసుకువెళ్తూ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు వచ్చిన ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి మాయమాటలకు పదేళ్ల ప్రజలు మోసపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు అందించామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుమీద కోట్లాది రూపాయలను దండుకున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో దోపిడి దొంగల నుండి ప్రజలకు విముక్తి అన్నారు. కాంగ్రెస్ పార్టీఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, జిల్లా కార్యదర్శి గసిగంటి సంపత్, తిరుమల్‌రెడ్డి, నర్సింగరావు, కనుక రాజేశం, కనకం కుమార్, రామిడి తిరుపతి, మర్రి ఓదెలు, కొండ్ర సురేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

# మావోల ప్రాబల్యం లేకుండా కట్టుదిట్టంగా చర్యలు

**-సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించుకోవాలి..**

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-నస్తూర్‌పల్లిలో గ్రామ ప్రజలకు అవగాహన**

**కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త**
జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మావోయిస్టుల ప్రాబల్యం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని నస్తూర్‌పల్లి గ్రామంలో గ్రామ ప్రజలతో మమేకమై వారు మాట్లాడారు. మావోయిస్టులకు ఎవరూ కూడా ఆకర్షితులు కావద్దని, జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎలాంటి గొడవలకు పూనుకోవద్దని, ఎన్నికల వేళ సాధారణ గొడవల మాదిరిగా ఉండవని కావున ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో అధికారులకు సహకరించు కుంటూ ఎన్నికలను సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో



వారితో పాటు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, హెడ్ కానిస్టేబుళ్ల రవీందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామశాఖ అధ్యక్షునిగా జక్కుల వెంకటస్వామి



**మల్హర్‌రావు, నవంబర్ 17, ప్రభాతవార్త**
మంలంలోని పెద్దతూండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా జక్కుల వెంకటస్వామిని నియమిస్తూ ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంరతి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా నియామకమైన వెంకటస్వామి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జిల్లా యూత్ సెక్రటరీ మండల రాహూల్, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, గడ్డం క్రాంతి కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక..

**-పార్టీలోకి స్వాగతించిన శ్రీనుబాబు**



**కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త**
సకలజనుల సమ్మె మొదలుకొని తెలంగాణ ఉద్యమ పోరాటంలో కీలకమైన పాత్రను పోషించి రాష్ట్ర ఏర్పాటు అయిన నుండి జరిగిన ఎన్నికల్లో ప్రత్యేక పాత్ర పోషించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఉద్యకారులు బుర్రి రమేష్, నిమ్మల సుధాకర్‌లు బిఆర్ఎస్ పార్టీ విధివిధానాలు నచ్చక సామాన్య ప్రజలకు న్యాయం చేసే యోచనలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త**
మండలంలోని మైలారం గ్రామం చక్రుతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు అమర్ సింగ్ శుక్రవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ తనయుడు ఎర్రబెల్లి ప్రేమ్ చందర్ రావు, మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావులు నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యు లను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ లేతాకుల సుమతి యాదవ రెడ్డి, బిల్లా సుభాష్ రెడ్డి, బోజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుడు ఐత ప్రవీణ్‌కు ఘన సన్మానం



**రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త**
మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ ఐత ప్రవీణ్ కుమార్‌ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని 10వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కంజర్ల మహేష్, ఎర్ర శ్రావణ్, కొండేటి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ ఐత ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్‌గా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ మద్దతుగా బిఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపు కోసం పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టి లక్ష మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయ పరుస్తూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పసునూరి క్రాంతి కుమార్, కొండేటి శ్రీకాంత్, తుమ్మల శ్రీధర్, విలాసారపు వెంకన్న, ఎర్ర గౌతమ్, చెన్న రాజు పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్య దానం: ఎస్సై లోకేష్ యాదవ్





-నాగులమ్మ దేవస్థానంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ

-ఘనంగా నాగుల చవితి వేడుకలు

**మునగాల ప్రభాతవార్త:**

అన్నదానం మహా పుణ్యదానం అని ప్రతి ఒక్కరూ తమకు తోచిన స్థాయిలో ఎదుటి వారి ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ లోకేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నాగులమ్మ దేవస్థానం నందు నాగుల చవితి సందర్భంగా దేవాలయ చైర్మన్ దేవినేని శ్రీలత వారి కుమారుడు దేవినేని త్రిలోక్ చౌదరిల ఆధ్వర్యంలో 2000 మందికి నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉత్సవాలు వేడుకలు పండగలు మనకు పురాతనంగా సాంప్రదాయంగా వచ్చిన ప్రకృతి ఆనవాళ్ళని, వాటిని ప్రతి ఒక్కరు గౌరవిస్తూ సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ ముందుకు సాగాలని, దేవాలయాల నందు పండుగలు వేడుకల సందర్భంగా అన్నదానాల నిర్వహణ వల్ల ఎంతోమంది ఆకలి తీర్చిన వారం అవుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లోకేష్ వసంత దంపతులతో పాటు సీఐ సతీమణి హైమావతి, దేవాలయ చైర్మన్ దేవినేని శ్రీలత వీఆరి కుమారుడు దేవినేని త్రిలోక్ చౌదరి, నాగులమ్మ దేవాలయము నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ దేవినేని శ్రీలత వారి కుమారుడు త్రిలోక్ చౌదరి, ఎస్ఐ లోకేష్ దంపతులు, సిఐ సతీమణి హైమావతిలను ఘనంగా శాలువాతో సన్మానించారు. గింజుపల్లి సురేష్, గింజుపల్లి రమేష్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

-నాగులమ్మ దేవస్థానం నందు వేకువజామున నుండే ప్రత్యేక పూజలు

శుక్రవారం నాగుల చవితి పర్వదిన సందర్భంగా వేకువజామున మూడు గంటల నుండి గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున స్థానిక నాగులమ్మ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు నాగులమ్మ దేవస్థానం నందు పుట్టలో పాలు పోసి పాలు పండ్లను ప్రత్యేక నైవేద్యాలుగా నాగులమ్మకు ప్రసాదంగా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

**మునగాల ప్రభాతవార్త:**



శుక్రవారం మునగాల మండలం తాడువాయి గ్రామంలో కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్‌రావు గ్రామ సర్పంచ్ లొడంగి సంజవ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ని మూడోసారి సీఎం చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్‌ని కోదాడ ఎమ్మెల్యేగా గెలిపించాలని, ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల తాడువాయి సొసైటీ చైర్మన్లు కందిమడ సత్యనారాయణ, తొగరి సీతారాములు, సోమపందు సైదులు, తాడువాయి గ్రామ మాజీ సర్పంచ్ లాక్యా నాయక్, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కోలా ఆంజనేయులు, యువత అధ్యక్షుడు కోట వెంకన్న, మాతంగి వెంకటేశ్వర్లు, దేశగాని పాపయ్య, కోట వెంకటయ్య, సోమపందు గోపి, వంశీ, లోడంజి నరేష్, కోల జోగయ్య, పేరాల వెంకన్న, ములుగురి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలకోవ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం

**మునగాల ప్రభాతవార్త:**

శుక్రవారం కలకోవ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా సాగింది. గ్రామ ప్రజలకు పెద్దలకు మహిళలకు బిఆర్ఎస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మల్ల యాదవును అధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. కలకోవ గ్రామంలో ఈ ఐదు సంవత్సరాల్లో మలయ్య యాదవ్ నాయకత్వం గుడి బడి హాస్పిటల్ సీసీ రోడ్స్ ఎంతో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపెల్లి వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గన్నా నరసింహారావు, ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, గ్రామ రైతు సంఘం అధ్యక్షులు అమరగని వీరభద్ర గౌడ్, వార్డు మెంబర్స్ మునగలెటి వీరబాబు, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మునగలేటి నాగయ్య, కోఆప్షన్ సభ్యులు పనస వీరయ్య, మండల చిన్న సైదులు, గ్రామ పెద్దలు అనంత శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ



కార్యదర్శి మండవ వీరబాబు, యూత్ లీడర్స్ అమర్ గాని వీరబాబు, మునగలేటి శేఖర్, ముదిగొండ సైదయ్య, పనస శ్రీనివాస్, అమరన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**అనంతగిరి ప్రభాతవార్త:**



మండలంలోని ఓటర్లంతా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అనంతగిరి ఎస్ఐ అనిల్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు ప్రతి పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో నమోదయే కేసులు చాలా తీవ్రతను కలిగి ఉంటాయని, అలాంటి కేసులు నమోదు కాకుండా సహకరించాలని అన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

-నాగేంద్రున్ని పుట్టల్లో పాలు పోసిన మహిళలు

-నాగదేవతల ఆదరణ

**ప్రభాతవార్త సూర్యపేట:**

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాగుల చవితి వేడుకలు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామున మహిళలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. నాగేంద్ర స్వామి పుట్టల్లో పాలు పోసారు. పండ్లు, పాలు నైవేద్యంగా సమర్పించారు. నాగ దేవతలను ఆరదించారు. కార్తీక మాసంలో నాగుల చవితి వస్తున్నందున ఎంతో భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ నాగేంద్రుని పుట్టల్లో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాల్లో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. ఆలయ అర్చకులు నాగుల చవితి ప్రాధాన్యతను తెలియజేశారు. పలు దేవాలయాల్లో మేలికలతో ఉన్న నాగేంద్రున్ని విగ్రహాలను పూజించారు. నాగుల చవితి రోజు నాగేంద్రుని శివ భావంతో అర్పిస్తే సౌభాగ్యవంతులు అవుతారని, సర్వ రోగలు పోతాయని భక్తుల నమ్మకం. ఈ క్రమంలోనే అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. విష సర్ప పుట్టలను ఆరదించి, పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విష సర్పం కూడా స్వేతత్వం పొంది అందరి హృదయలలో నివాసించే శ్రీ మహావిష్ణువుకు చల్లని ఆదిశేషువుగా మారి శేషాపనుపుగా మారాలని కోరికతో చేసేదే నాగులచవితి. తీర్థ ప్రసాదాల వితరణతో కార్యక్రమాలు ముగిసాయి.



## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**తిప్పర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త:**



శుక్రవారం ఉదయం మృతుడు బుగత అనిల్ తండ్రి జగన్నాథం అనునతడు హైద్రాబాద్ నుండి ఒంగోలుకు తన యొక్క యమహా బైక్ నెంబర్ టిఎస్ 08 జెపి 2683 గల దానిపై సర్టిఫికేట్లు తీసుకురావడం గురించి వెళ్తూ ఉదయం సుమారు 7.20 నిమిషాల సమయంలో తిప్పర్తి గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా వచ్చేసరికి అదే సమయంలో మిర్యాలగూడ వైపు నుండి వస్తున్న లారీ నెంబర్ యంహెచ్ 04జిఆర్2003 అయిన రిజ్వాన్‌ఖాన్ అతివేగంగా అజాగ్రత్తగా తన లారీని నడిపి ఎదురుగా వస్తున్న మృతుడి బైక్‌ను ఢీకొట్టడంతో మృతుడి కాళ్ళకు చేతులకు ప్రక్కటెముకలు విరిగి అక్కడికక్కడే చనిపోయాడు అని తండ్రి బుగతా జగన్నాథం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిప్పర్తి ఎస్ఐ ఎన్‌ధర్మ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మృతుడు నివాసం అంబేద్కర్ నగర్ దమ్మాయిగూడెం సికింద్రబాద్ హైద్రాబాద్ చెందిన వ్యక్తి.

## వికలాంగుల బస్‌పాస్ మేళా

**చండూరు,17నవంబర్,ప్రభాతవార్త:**

టిఎస్ ఆర్టీసి నల్లగొండ డిపోవారి ఆధ్వర్యంలో ఈ నెల 18 శనివారం ఉదయం వికలాంగుల బస్‌పాస్ మేళా చండూరు బస్‌స్టాండ్ వద్ద నిర్వహించ నున్న ఆర్టీసి వారు తెలిపారు. 4వేల రూపాయల పెన్షన్ పొందేవారు తమ సదరం సర్టిఫికెట్‌ల జీరాక్స్‌లు, ఆధార్ జీరాక్స్ ,ఒక ఫోటో, 50 రూపాయలతో స్థానిక బస్టాండ్ పాయింట్ వద్దకు రావాలని వారు కోరారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : డాక్టర్ మురళీనాయక్




**గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చడమే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్‌పార్టీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని గుండెంగ, మదనాపురం, గాజులగట్టు, అయోధ్యాపురం, రాజనపల్లి, తీగలవేణి, తాళ్లపాటి తండా, నాయకపల్లి, బొల్లెపెల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. గుండెంగ శివారులో తండాతండాకు వెళ్లి తండా వాసులను కలిసి మురళీనాయక్ మాట్లాడారు. పంటచేలల్లో ఉన్న వారిని కూడా కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. స్థానికుడినైన తనకు ఈ సారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్‌పార్టీని అత్యధిక మెజారిటీతో గెలుపించుకోవాలన్నారు. పలు గ్రామాల్లో మురళీనాయక్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గూడూరులో డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరగా మురళీనాయక్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన గ్రామాల్లో పర్యటన సందర్భంగా ఇంటింటికి వెళ్లి కలిసి ప్రచారరథం మీది నుండి మాట్లాడారు. మహిళలు పూలతో, మంగళహారతులతో ఆయనకు స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కొమ్మాలు, చిట్టె వెంకటేశ్వర్లు, బొల్లికొండ మధు, బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్, వేం వాసుదేవరెడ్డి, శంకర్, ముక్తేశ్వర్, సిపిఐ మండల కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

# శివాలయంలో ఘనంగా నాగులచవితి



**గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త**
నాగులచవితి పర్వదినం సందర్భంగా గూడూరులోని సనాతన శివాలయం శుక్రవారం ఉందయం భక్తుల రద్దీతో నిండిపోయింది. ఆరోజు తెల్లవారుజాము నుండే కార్తికమాసోత్సవ ప్రత్యేక పూజలు ఆలయంలో ప్రారంభం కాగా నాగులచవితి సందర్భంగా పెద్దెత్తున తరలివచ్చిన మహిళా భక్తులు శివపార్వతులను దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగదేవతల విగ్రాహాలకు పూజలు చేసారు. ఆలయానికి అనుకొని ఎన్నోయేళ్లుగా ఉంటున్న పెద్ద పుట్టలో భక్తులు పాలు పోసి నాగదేవతను ప్రార్థించారు. ఆరోజు సాయంత్రం కూడా యదావిధిగా పూజలు నిర్వహించి ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు.

# ఓటర్ స్లిప్పుల పంపిణిని పరిశీలించిన తహసిల్దార్




**గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త**
మండలంలోని అయోద్యాపురం గ్రామంలో చేపట్టిన ఓటర్ స్లిప్పుల పంపిణి కార్యక్రమాన్ని తహసిల్దార్ అశోక్‌కుమార్ పరిశీలించారు. ఆ గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ఓటర్ స్లిప్పుల పంపిణి చేపట్టగా గ్రామాన్ని సందర్శించిన తహసిల్దార్ స్లిప్పుల పంపిణి తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసారు. స్లిప్పులు పంపిణి చేసిన తర్వాత ప్రతి ఓటరు సంతకం ఓటర్ల జాబితా మీద తీసుకోవాలని, ఒకవేళ పంపిణి జరగనట్లయితే అందుకు గల కారణాలను మార్క్ చేయాలని సూచించారు. ఏ ఓటరుకు చెందిన స్లిప్పు ఆ ఓటర్‌కే ఇవ్వాలని, ఏక మొత్తంగా ఎవరి చేతికి ఇవ్వవద్దని అలాంటి చర్యలకు పాల్పడినట్లు తెలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి 250 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

**- కండువాలు కప్పి**

**ఆహ్వానించిన వనమా, ఎడవల్లి**

*కొత్తగూడెం, నవంబర్ 17 - ప్రభాతవార్త:*
జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మౌలా సాహెబ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంగు వేదాద్రి ఆధ్వర్యంలో 250 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణల ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చప్పిడి చిట్టిబాబు, గోరింట్ల అనీల్, 250 కుటుంబాలు వారు కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి వనమా వెంకటేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం వనమా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, రెడ్డెం తులసీరెడ్డి, సుజాతనగర్ మండల రైతు సమన్వయ మండల అధ్యక్షుడు పెద్దమళ్ల నరేంద్రకుమార్, లావుడ్యా సత్యనారాయణ నాయక్, లింగం సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## ధర్మపురి వార్త

# మంత్రి సత్యవతిరాథోడ్‌పై కోడ్ ఉల్లంఘన కేసు

**గూడూరు, నవంబర్ 17**
ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించినందుకు రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్‌పై శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీసులు కేసు నమోదు చేసారు. టాస్క్‌ఫోర్స్ బృందం ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. గూడూరు మండలంలోని మట్టెవాడ శివారు కొంగరిగిద్ద గ్రామంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు మద్దతుగా ఈనెల 16న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి సత్యవతిరాథోడ్‌కు మంగళహారతి పట్టి గ్రామవాసులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంగళహారతి పట్టిన మహిళలు మంత్రి కారువద్దకు వెళ్లగా వారికి కానుకగా నగదు అందజేసారు. ఈ సంఘటన వివాదాస్పదమైంది. ఆ సమయంలో ఫోటోలు, వీడియోలు తీసిన వ్యక్తులు వాటిని సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. ఈ వ్యవహారంపై స్పందించిన టాస్క్‌ఫోర్స్ బృందం అదే రాత్రి గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసారు. ప్రచారం సందర్భంగా ఓటర్లను మభ్యపెట్టే విధంగా వ్యవహరించి ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించినట్లు టాస్క్‌ఫోర్స్ బృందం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఎన్నికల అధికారులు కూగా విచారణ చేపట్టినట్లు తెలిసింది.

# ఘనంగా నాగులచవితి వేడుకలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:*



భద్రాచలంలో నాగులచవితి వేడుకలను ఘనంగా నిర్వహిఒచడం జరిగినది. మహిళ లు గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఉపవాస దీక్షతో శివాలయాల్లో ఇతర నాగుల పుట్టల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులతో తరలివచ్చి సాంప్రదాయబద్ధంగా పుట్టకు పాలుపోసి కోడిగుడ్లు పూలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వమించి చిన్న పిల్లలకు మరియు పెద్దలు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

# నేటి నుంచి ధర్మశాస్తా ఆలయంలో ఉచిత భోజన సదుపాయం

*కొత్తగూడెం, నవంబర్ 17 - ప్రభాతవార్త:*
స్థానిక రైటర్‌బస్తీలోని శ్రీధర్మశాస్తా ఆలయంలో శనివారం నుంచి అయ్యప్ప దీక్షాపరులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు ఆలయ ముఖ్య కార్యదర్శి కృష్ణమూర్తి గురుస్వామి తెలిపారు. డాక్టర్ ఏ.నాగరాజు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంబం అవుతుందని, రాత్రి బిక్ష కార్యక్రమాన్ని వీరవర్ధన్ చేతుల మీదుగా ప్రారంభిస్తారని అన్నారు.



# మంథనిలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

### భక్తి శ్రద్ధలతో పుట్టలోపాలు పోసిన మహిళలు

మంథని - ప్రభాతవార్త

కార్తీక మాసంలో వచ్చే చవితిని నాలుగు చవితిగా భావించి మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నాగుపాము పుట్టలోపాలు పోసి పూజలు నిర్వహించారు. నాగుల చవితిని పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారు జామునుండే వందలాది మంది భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పుట్టలో ఆవుపాలు పోసి పూజలు నిర్వహించారు. పట్టణంలోని తమ్మిచెరువు కట్టవీధిలోని నాగుల సందిలోని పుట్టలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అదేవిధంగా బోయిని పేటలోని నాగులమ్మ దేవాలయంలో కూడ భక్తులుభక్తి శ్రద్ధలతో పుట్టలోపాలు పోసి పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఆవుపాలను కాంగ్రెస్‌పార్టీ పక్షాన మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవల్లిక, మాజీ వార్డు సభ్యులు మార్వాక నిహారిక, లైశెట్టి రజిత, మాదాసి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్‌బాబు బారీ మెజార్టీతో గెలుపొందాలంటూ నాగేంద్రస్వామికి పూజలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భారీ మెజార్టీతో గెలుపొందాలంటూ శుక్రవారం మండలంలోని గాజులపల్లి గ్రామంలోని సంతాన నాగేంద్రస్వామి దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలుచేశారు. మంథని కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు అసెంబ్లీ ఎన్నికల్లో 5వ సారి ఘనవిజయం సాధించాలని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సంతాన నాగేంద్రస్వామి దేవాలయంలో శ్రీధర్‌బాబు పేరుతోపూజలు చేయించారు. అనంతరం వారు గ్రామంలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. అదేవిధంగా అభయ హస్తం కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ఇంటింటికి వివరించారు. గాజులపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి శ్రీధర్‌బాబును గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు నూకల



బానయ్య, కుడుదుల వెంకన్న, ఆజీంఖాన్, అయిలి శ్రీనివాస్, రావికంటి సతీష్, అక్కపాక సదయ్య, తోకల మల్లేష్, ఉపసర్పంచ్ దాది క్రాంతి, మంథని కౌన్సిలర్ పెం డ్రు రమ సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లు జనగామ రత్నదీప, కూర , కుమారస్వామి, మూల పురోషోత్తంరెడ్డి, ఎరుకల ప్రవీణ్, కూర కొటేష్ , కూర విజయ, ఆగె రమేష్, దాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం మ్యానిఫెస్టోకు ప్రజలు బ్రహ్మరథం పడుతారు

### మంథని ఎంపిపి కొండ శంకర్

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు అధ్యక్షతన రూపొందించిన మ్యానిఫెస్టో అభయ హస్తం మ్యానిఫెస్టోకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతారని మంథని మండల పరిషత్తు అధ్యక్షుడు కొండ శంకర్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మ్యానిఫెస్టోను ఆవిష్కరించిన సందర్భంగా మంథని అంబేద్కర్ చౌరస్తాలో మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభాషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కొండ శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ నాయకుడు శ్రీధర్‌బాబు అధ్యక్షతన రూపొందించిన మ్యానిఫెస్టో ప్రజలను ఎంతో ఆకట్టుకుంటుందన్నారు. ఈ మ్యానిఫెస్టో అన్నివర్గాల వారికి ఉపయోగ పడేవిధంగా ఉందని పేదలకు, మధ్యతరగతి వారికి, రైతులకు ,ఉద్యోగులకు, విద్యార్థులకు,, నిరుద్యోగులకు, మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. కాం గ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీ పథకాలు ఇప్పటికే ఇంటింటికి చేరాయని ప్రస్తుతం అభయ హస్తం మ్యానిఫెస్టోతో అధికార పార్టీ గల్లంతు కావటం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజలకు అన్నివిధాలుగా ఉపయోగ పడే మ్యానిఫెస్టోను తయారు చేసిన శ్రీధర్‌బాబుకు మంథని నియోజకవర్గం ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీని అభ్యర్థిని అడ్రస్‌లేకుండా చేస్తాడని ఆయన అన్నారు. నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి భారీ మెజార్టీతో శ్రీదర్‌బాబును గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎంపిటిసి గుమ్మడి సత్యవతి రాజయ్య, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, మాజీ సర్పంచ్‌లు సీమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, రాంరాజశేకర్, రాజయ్య, కాంగ్రెస్ నాయకులు జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, భండార ప్రసాద్, ఎల్లంకి వంశీ, మహిళా జిల్లా కార్యదర్శి ఆయేషా ఫాతిమా, గోటికార్ కిషన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను అక్కున చేర్చుకునేది కాంగ్రెస్ మ్యానిఫెస్టో

### కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీదర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల సమస్యలను తీర్చేవిధంగా వారిని అక్కున చేర్చుకునేలా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో రూపొందించటం జరిగిందని ఈ మ్యానిఫెస్టోను రాష్ట్ర ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవస్తారని టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కలిసి ఆయన కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకుని మ్యానిఫెస్టోను తయారు చేశామని అభయ హస్తం మ్యానిఫెస్టో ద్వార రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఆడపిల్లకు పెళ్లి చేస్తే లక్షరూపాయలతో పాటు తులం బంగారం కానుకగా అందించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు రైతులకు అండగా ఉంటుందని వారికి తగిన




విధంగా నష్టపరిహారం అందిస్తామని మ్యానిఫెస్టో ద్వార చెప్పినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపైన విచారణకు ఆదేశించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను తాము భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా భావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్పి నాయకులు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# రామగిరి మండలం కిసాన్‌సెల్ అధ్యక్షునిగా శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్ రామగిరి మండలం కిసాన్‌సెల్ అధ్యక్షునిగా మచ్చగిరి శ్రీనివాస్‌ను నియమిస్తు జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి శుక్రవారం నియామాక పత్రాన్ని అందించారు. ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షుడు సుంకేటి అన్వేష్‌రెడ్డి సూచనల మేరకు మచ్చకుర్తి శ్రీనివాస్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. రైతుల సమస్యలపైన పోరాటం చేస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీదర్‌బాబు గెలుపునకు రైతులందరిని ఏకం చేయాలని సురేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్శవేన మోహన్‌యాదవ్, భండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదావరి హారతి

ధర్మపురి,ప్రభాతవార్త :



కార్తీకమాసం సందర్భంగా ధర్మపురి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గంగా హారతి కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు గోదావరి నదికి హారతి కార్యక్రమ నిర్వహించారు.దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లారు.నది తీరాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హారతి కార్యక్రమం నిర్వహించారు.అలాగే భక్తులు నదిలో దీపాలను వదిలారు.

# సమయపాలన పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాగటి రవితేజ

ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :




సమయపాలన పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాగటి రవితేజ అధికారులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొన్ని సంక్షేమ హాస్టళ్ల లో వార్డెన్లు సమయపాలన లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవ హరిస్తున్నారని, రెగ్యులర్‌గా విధులకు హాజ రుకాని వార్డెన్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టళ్లలో మౌళిక వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందిపడు తున్న నేపథ్యంలో చదువులకు దూరం అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మందపల్లి స్వామి, కోయిల బాలేశ్వర్, కావిరి బైరేష్, పుప్రి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంటతడి పెట్టించిన తల్లిబిడ్డల ప్రసంగాలు





**- సిఎం కేసిఆర్‌కు విజయతిలకం దిద్దిన శాలిని, శ్రీనిక**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.. ప్రజల జీవితాలు, జీవన పరిణామాలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉండిపోతుంది. వేలాది మంది ఉద్యమ కారులు వారి ప్రాణాలను బలిదానాలు చేసి, తెలంగాణ సాధించుకుని, అభివృద్దిలో ముందుకు సాగుతున్నాం.. దేశంలో అభివృద్దిలో మొదటి స్థానంలో ఉంచిన తెలంగాణ రాష్ట్రాన్ని అభాసుపాలు చేయడానికి కొన్ని రాజకీయ పార్టీలు కుట్రలు, కుతంత్రాలు పొందుతున్నారని, హుజురాబాద్ నియోజకవర్గంలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి గత 15 సంవత్సరాలుగా మీ బిడ్డగా, మీ వాకిళ్లలలో, మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటున్నాడు. ఈ నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ది చేయాలన్న లక్ష్యం ఆయనలో మెండుగా ఉందని, అలాంటి కౌశిక్‌రెడ్డిని ఒక్కసారి మీ కడుపులో పుట్టిన బిడ్డగా పెద్ద మనస్సుతో ఆశీర్వదించి, ఓటు వేసి గెలిపించాలని కౌశిక్‌రెడ్డి సతీమణి పాడి శాలిని, వారి ఏకైక కూతురు పాడి శ్రీనికలు లక్షలాదిగా తరలివచ్చిన ఓటర్లకు ఆశీర్వాద సభకు చేతులెత్తి నమస్కరించడం మహిళ ఓటర్లను కంటతడి పెట్టించింది. మొదట శాలిని, శ్రీనికలు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని కోరుకుంటూ తల్లి బిడ్డలు విజయతిలకం దిద్దారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే శుక్రవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బిఆర్‌ఎస్ అశీర్వాద సభలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, ఆరు మాసాలలో వెయ్యి కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి, నియోజకవర్గ అభివృద్దికి శ్రీకారం చుడుతానన్నారు. నేను ప్రజలకు సేవకున్నే గానీ, నేను ఎప్పుడు నాయకున్ని కానని ఆయన అన్నారు. ఆయన భార్య శాలినిరెడ్డి మాట్లాడుతూ నేను మీ ఇంటి ఆడబిడ్డను నా భర్త 15సంవత్సరాలుగా పుట్టి పెరిగిన హుజురాబాద్ గడ్డకు సేవచేయాలని ఎంతో ఉత్సాహంతో ముందుకు సాగుతున్నాడు. 2018లో అప్పుడు స్వల్ప మెజార్టీతో ఓడిపోయాం.. ఇప్పుడైన పెద్ద మనస్సుతో తల్లులను, తండ్రులను, అన్నలను, తమ్ముళ్లను, అందరిని కొంగుచాచి ఓట్లను అడుగుతున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ఏ ఒక్క తప్పు చేసిన మీకు మా మొఖం చూపించం.. జీవితంలో ఓట్లు అడగం..అంటూ శాలిని అడిగిన తీరు సభ ప్రాంగణం రెండు నిమిషాల పాటు నిశబ్దంగా మారిపోయింది. కౌశిక్‌రెడ్డి 12సంవత్సరాల వయస్సు ఉన్న ఏకైక కూతు పాడి శ్రీనిక మైకు తీసుకుని, ఒక్కసారి మీ అందరితో మాట్లాడాలని ఉంది. మాట్లాడమంటారా.. అని సభకు హజరైన ప్రజల అనుమతి తీసుకుని శ్రీనిక మాట్లాడిన తీరు అందరిని ఆశ్చర్యపరిచింది. నాకు ఊహ తెల్సినప్పటి నుండి మా నాన్న మదిలో ఈ ప్రాంతానికి ఎదో అభివృద్ది చెయాలన్న తపన, మా కుటుంబానికి సమయం కేటాయించకుండా మంచికి, చెడుకు 15ఏళ్లుగా మీ అందరితో మమేకమై మీ కష్టసుఖాలలో పాలు పంచుకుంటున్నాడు. మనకు ఈ రాజకీయాలు అంత అవసరమా.. అని ప్రశ్నించినప్పుడు మన తాతలు, తండ్రులు.. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రజలతో కలిసి జీవించినవారు. మనవంతుగా హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని మా డాడి అదే సంకల్పంతో ముందుకు సాగుతున్నాడు. సభకు హజరైన పెద్దలందరికి చేతులెత్తి మీ అందరికి దండం పెడుతున్న ఒక్కసారి ఓటు వేసి మా నాన్నను గెలిపించండి.. నేను ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకుని అయిన వెయ్యికోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ది చేసి, మీతో కలిసి జీవిస్తామని చిన్నారి శ్రీనిక చేసిన ప్రసంగం సభకు హజరైన జనాన్ని ఆలోచనలతో ముంచెత్తింది. కేసిఆర్ రాక సందర్బంగా దరువు ఎల్లన్న, మిట్టపెల్లి సురేందర్‌ల కళాబృందాలు పాడిన తెలంగాణ సరికొత్త పాటలు ప్రజలను ఉర్రుతలు ఊగించాయి.

## కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాణ్యమైన ధాన్యంలో తరుగు తీస్తే రైతులు వెంటనే ఫిర్యాదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాణ్యమైన ధాన్యంలో తరుగు తీస్తే రైతులు వెంటనే ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. ఎకరానికి ఎంత దిగుబడి వస్తుంది. ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు. తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ధాన్యం విక్రయించే సమయంలో రైతులకు ఎవరైనా తరుగు విధిస్తే వెంటనే కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయాలని, మద్దతు ధర అంశంపై ఫిర్యాదులు ఉంటే 1967 లేదా 1800 42500333 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట అప్పన్నపేట ప్యాక్స్ కార్యదర్శి తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ అన్నారు. శుక్రవారం టిటిఎస్ ఇడిసి ఎన్టీపీసీ ఆడిటోరియం హాల్‌లో రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఎఆర్‌ఓలు కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సెక్టార్ అధికారులకు, బిఎల్‌ఓ సూపర్ వైజర్లకు, బిఎల్‌ఓలకు సమావేశం నిర్వహించారు. రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ మాట్లాడుతూ రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో మొత్తం 263 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రాలలో తాగునీటి, నీటి సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్, పరిసరాల శుభ్రత, మెడికల్ క్యాంప్, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు తదితర అంశాలు ఏర్పాటు సెక్టార్ అధికారుల బాధ్యతని అన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు అయిందని, ఈసారి పోలింగ్ శాతం పెరిగేలా ప్రతీ ఒక్కరూ ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు. పోలింగ్ శాతానికి సంబంధించిన ఓటర్ స్లిప్పులను ప్రత్యేకంగా ఇంటింటికి వెళ్లి అందించాలని బిఎల్‌ఓలకు ఆదేశాలు జారీ చేశారు. 17, 18, 19 తేదీలలో పంపిణీ కార్యక్రమం ముగించాలని తెలిపారు. అదేవిధంగా ఇంటి నుంచి ఓటు వేసే విధానం 12 డి, పోస్టల్ బ్యాలెట్ ఓటు విధానంపై అవగాహన కల్పించారు. ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి భోజనం, రవాణా సదుపాయాలు కల్పించాలని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ, ఎఆర్‌ఓలు కుమారస్వామి, జ్యోతి, మున్సిపల్ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, ఎంఈఓ, ఎంపిడిఓలు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్, పిడి అర్బన్, మెప్మా, మీడియా నోడల్ అధికారి రజనీ, స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ప్రాథమిక స్థాయిలో పటిష్టమైన విద్యా ప్రమాణాలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- బంధంపల్లిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో పటిష్టమైన విద్యా ప్రమాణాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మండలంలోని బంధంపల్లిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ముందుగా బంధంపల్లి పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ ప్రతిపాదించిన కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్ మరమ్మత్తు పనులు, టాయిలెట్ నిర్మాణ పనులు, రన్నింగ్ వాటర్ పనులు పూర్తి కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి విద్య జబ్జెక్ట్ సంబంధిత అంశాలపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటించిన కలెక్టర్ వారి ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ**



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లాలో పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు అయిన గూడెం, నామాపూర్, ముస్తాబాద్, పోతుగల్, బదనకల్ గ్రామాలను సందర్శించి, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో క్రిటికల్ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది విసిబుల్‌గా ఉంటూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ, అక్కడి ప్రజలకు ప్రశాంత వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా తోడ్పాటు అందించాలని అవగాహన కల్పించాలని అన్నారు. క్రిటికల్ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహనాల తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బదనకల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు తనిఖీ చేసి వాహనాల తనిఖీలు చేసి, వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతోపాటు ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఉదయ్ రెడ్డి, ఎస్ఐ శేఖర్ రెడ్డి ఉన్నారు.